
సంపుటి 30 సంచిక 110 సెప్టెంబర్ 2018

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**




అగజానన పద్మార్కం గజానన మహర్నిశం ।

అనేకదం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే ॥

# విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........ 2

సెక్రెటరీ రిపోర్ట్ – సతీష్ వరదరాజ........ 3


## శీర్షికలు


సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు ........ 6

వైద్య జ్యోతిష్యం - పి.వి.ఎల్.కె. ప్రసాద్........ 9

జగద్గురువులు – మధు మద్దాలి........ 18

తెలుగు వ్యాకరణం – కట్టుపల్లి ప్రసాద్........ 21

వినాయక చవితి - సోమంచి పద్మావతి........ 28

మీ చేతిలోనే మీ గడియారం - అమరనాథ్ జగర్లపూడి........ 30

తెలుగమ్మ శతకము - జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు........ 33

శ్రీ గణేశ వైభవం - పి.వి.ఎల్.కె. ప్రసాద్........ 35

అతి సర్వత్ర వర్జయేత్ – పెయ్యేటి రంగారావు ........ 39

ఒకే ఒక్కడు - పెయ్యేటి శ్రీదేవి........ 40

ముత్తుస్వామి దీక్షితర్ వార్షికోత్సవ వేడుకలు - గిరిధర్ తిరుమలై........ 44

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |


# సంపాదకీయం

సెప్టెంబర్ మాసం సిడ్నీ తెలుగువారింట వాహిని మాసపత్రిక విలువైన సమాచారం, శీర్షికలు కూడగట్టుకుని మీ ముందుకు వచ్చేసింది. మా వాహిని మాసపత్రికను ఆదరిస్తున్న పాఠకులకు, రచనలు పంపుతున్నవారికి, ప్రకటనదారులకు అందరికీ వినాయకచవితి పర్వదిన శుభాకాంక్షలు.
ఈ నెలలో మన తెలుగుసాహితీ లోకంలో వెలుగులు విరజిమ్ముతున్న కవి శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారితో మన తెలుగువారికి ఒక చక్కని సాయంత్రం గడిపే అవకాశం ఏర్పటు చేస్తున్నారు సిడ్నీ తెలుగు అసోసియేషన్. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.
ఆయన రచించిన తెలుగమ్మ శతకం లోని పద్యాలు ఇవ్వడం జరిగింది.
సిడ్నీ తెలుగు బాలలంతా వినాయకుడిని స్వహస్తాలతో తయారుచేసారు. ఆ చిత్రాలను చూడండి.
మనం అవసరమున్నా, లేకపోయినా షాపింగ్ పేరుతో చాలా వస్తువులు కొనేస్తాము. కొన్ని వాడతాం. మరికొన్ని చెక్కుచెదరక అలాగే ఉండిపోతాయి. ఒకరికి అనవసరం అనుకున్నది వేరొకరికి అత్యవసరం కావచ్చు ఉన్న పరిస్థితిని బట్టి. మన వాహినిలో ఒక పేజీని కేటాయించి మీరు ఏమైనా ఉచితంగా ఇచ్చేయ్యాలి అనుకున్న వస్తువులు ఉదాహరణకు పుస్తకాలు, డి.వి.డిలు, ఫర్నిచర్ మరేమైనా ఇతరములు వివరాలు ఫోటోలతో పంపండి. అవి మన తెలుగు కమ్యూనిటీకి కావలసినవారికి రీసైకిల్ చేస్తూ సాయపడినవారము అవుదాము, ఆలోచించండి!
స్థానికంగా మన తెలుగువారందరూ చేసుకునే సంబరాలు, చిత్రాలు వాహినిలో ప్రచురించాలనుకునే విశేషాలు తప్పకుండా అందచేయండి.
మన తెలుగువారికి సంబంధించి ఆసక్తికరమైన అంశాలతో వాహిని పత్రిక ప్రతినెల ఆకర్షణీయంగా మీ ముందుంచాలనేదే మా ఆకాంక్ష. ఆలస్యం చేయకుండా వాహిని అసాంతం చదివేయండి, అందరిచేత చదివించండి.
మీ అందరి సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆశిస్తూ...

ఇట్లు
మీ శ్రేయోభిలాషి,
విజయమాధవి గొల్లపూడి
0438293687
vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: గోపాల్ గట్టిగంటి
0433 333 585


సెక్రెటరీ: సతీష్ వరదరాజు
0408 469 758


ట్రేసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: కేశవ ప్రతి
0433 176 082


## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమఱ్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the August edition of the Secretary's Report.

This year, August has brought in two festivals, one of which is Raksha Bandhan and other one being the auspicious Varalaksmi Vratham. Social media has showcased the grand nature of these celebrations in both our Telugu community in Sydney and globally.

**దీపావళి 2018**

EC has pencilled in 2018 దీపావళి event to be held on 10th of November, EC is cordially requesting all members to mark this date in your calendar, new EC will take over after AGM and continue the effort to make the దీపావళి event grand success.

EC is requesting our local talent participation in this దీపావళి event, all interested please contact STA secretary on secretary@sydneytelugu.org or any STA EC members for more details.

**Upcoming Events**

**Community Lord Vinayaka Idol making workshop**

Date: 09/09/2018; time: 10am to 12 noon (Sunday)

**Venue:**

Eastwood Public School,

**జొన్నవిత్తుల గారితో సరదా సరదా సాయంకాలం**

Date: 18/09/2018; time: 6:30pm to 9:30pm (Tuesday)

Venue: **Marsden High School**; 22a Winbourne St, West Ryde, NSW, 2114

Tickets: $10 per one person, $15 per pair, light dinner is included in the ticket price.

EC is requesting everyone to attend this fun filled evening and make it grand success.

Please send RSVP ASAP to Mr.Saradhi Motamarri garu on 0430 022 130.

**2018 – AGM**

Pencilled in to be held on 7th or 14th Oct'2018, Venue: TBA

**Deepavali 2018**

Pencilled in for 10/11/2018 – New Committee to review and confirm

**Welcome to New Life Members August 2018**

| TITLE | FIRST_NAME | *LAST_NAME* |
|---|---|---|
| Mrs | Laxmi | Pillamarri |

Best Regards,

Sateesh Babu Varada Raju

Secretary, Sydney Telugu Association Inc.

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.


❖❖❖❖❖




❖❖❖❖❖

## ఆధ్యాత్మిక మార్గములో ప్రయాణముపై సాయిబానిస ఆలోచనలు- 5

**అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్**



నీలోని ఆత్మ ఎల్లవేళల పరమాత్మ గురించి ఆలోచించుతూ ఉంటే ఆ పరమాత్ముడు సదా నీలోనే ఉంటాడు.

ఆధ్యాత్మికము ఎక్కడో పుస్తకాలలో వ్రాసి ఉండలేదు. నీలో భగవంతుని గురించి తపన ప్రారంభము కాగానే భగవంతుడే తన గురించి నీహృదయము అనే పలకమీద వ్రాసుకొంటాడు.

వైజ్ఞానిక రంగములో నీవు ఎంత దూరము ప్రయాణించినా భగవంతుని ఉనికిని కూడ తెలుసుకోలేవు. అదే ఆధ్యాత్మికరంగ ప్రయాణములో భగవంతుని చేరగలవు.

బాధలలో ఉన్నవానికి నీ ప్రేమను పంచు. అది వాని బాధలను మరచిపోయేలాగ చేస్తుంది. నీకు తృప్తిని ప్రసాదించుతుంది.

నీమనసులో అసూయ, ద్వేషము ఉన్నంతకాలం నీవు ఎదుటివానిని ప్రేమించలేవు. భగవంతుడిని దర్శించలేవు.

భగవంతుడు దొంగలలోను, దోపిడిదారులలోను, అందవిహీనులలోను ఉన్నాడు. నీలోని విజ్ఞతను ఉపయోగించి వారితో మసలుకో.

నీలోని ఆత్మను నీలోని ఆలోచనలతోనే ఉద్ధరించగలవు. అందుచేత నీమనసులో ఎల్లపుడు మంచి ఆలోచనలతో నిండి ఉండని.

నీవు విధి వ్రాసిన తలరాతను చెరపలేవు. కాని నీమనసులోని మంచి ఆలోచనలతో నీజీవన విధానమును మార్చగలవు.

ఔషధ గుణాలు గల మొక్కను ఏప్రాంతములో పాతిన ఆ వాతావరణానికి తగినట్లుగా ఎదుగుతుంది. కాని దానిలోని ఔషధ గుణాలను మార్చుకోదు. అలాగే మంచి నడవడిక గల మానవుడు ఏదేశములో ఉన్నా తన మంచితనాన్ని విడనాడడు.

నీ ఆత్మ శరీరము అనే వస్త్రాన్ని ధరించుతుంది. అలాగే నీశరీరము సాలెవాడు నేసిన వస్త్రాన్ని ధరించుతుంది. ఒకనాడు ఈశరీరము మరియు నీవు ధరించిన వస్త్రము మట్టిలో కలసిపోవలసినదే.

ఒక మంచుగడ్డను ఉష్ణప్రదేశములో నీవు ఉంచినపుడు అది నీరుగా మారి అనేకమంది దాహాన్ని తీర్చుతుంది. అదే విధముగా నీమనసులోని ఆలోచనలను మంచి మార్గములో ఉంచినపుడు నీఆలోచనలు సమాజములోనివారికి ఉపయోగపడతాయి.

ఈత చెట్టుకు కొమ్మలనిండ ముళ్ళు ఉన్నా ఆ చెట్టు మానవాళికి తినడానికి తియ్యటి ఈతపళ్ళను ఇస్తుంది. అలాగే నీవు శత్రువుగా భావించే వ్యక్తిలో కూడా ఎక్కడో మంచితనము దాగి ఉంటుంది. నీవు ఆమంచితనాన్ని అర్థము చేసుకోవడానికి ప్రయత్నించు.

బంగారము ఈ ప్రపంచములో ఏప్రాంతములో ఉన్నా దాని విలువ ఎన్నటికి తరగదు. అలాగే ఈమానవాళిలో మహాత్ములు ఏదేశములో ఉనా వారి గొప్పతనము తరగదు.

ఈప్రపంచము సూర్య, చంద్రుల నిర్ధారిత గతివలయములో మనుగడ సాగించుతున్నది. అలాగే ఆధ్యాత్మిక ప్రపంచములో ఆత్మ, పరమాత్మల వలయములో మానవుడు జీవించగలుగుతున్నాడు.

అపనమ్మకము మానవుని జీవితములో చికాకులకు మూలము. అదే భగవంతునిపై నమ్మకము నీప్రశాంత జీవితానికి మూలాధారము.

(ఇంకా ఉన్నాయి)

(సర్వం శ్రీసాయినాథార్పణమస్తు)

**జై సాయిరామ్**

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖

## వాహిని విజేతలు

ఈ నెల వాహిని మాసపత్రిక విజేతలు:

**శ్రీ గిరిధర్ తిరుమలై**

**శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి**

విజేతలకు e-book బహుమతిగా పంపబడుతుంది.

అక్టోబర్ నెల సంచికకు రచనలు పంపినవారిలో ఇద్దర్ని లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి e-book బహుమతిగా అందచేయబడుతుంది.


❖❖❖❖❖

## పాఠకుల స్పందన

Very good compilation Vijaya garu. Story by Rangarao garu about Veyyi notu is very realistic.Convey my congrats to him.

Usha Sridhar, Sydney













ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మ గురువిష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నుం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# మెడికల్ ఆస్ట్రాలజి (వైద్య జ్యోతిష్యం)

(గత సంచిక తరువాయి)



## వేదవ్యాస స్తుతి

నమోస్తుతే వ్యాస విశాల బుద్ధే పుల్లార విందా యత పత్రనేత్ర
యేనత్వ యా భారతతైల పూర్ణం ప్రజ్వాలితో జ్ఞానమయ ప్రదీపః



## సరస్వతి స్తుతి

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా



## పరమేశ్వర స్తుతి

వందేశంభు ముమాపతిం సురగురుం వందే జత్కారణం
వందే పన్నగ భూషణం మృగధరం వందే పశూనామ్ పతిమ్
వందే సూర్య శశాంక వహ్ని నయనం వందే ముకుంద ప్రియం
వందే భక్త జనాశ్రయంచ వరదం వందే శివం శంకరం

## విష్ణు స్తుతి



శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగమ్
లక్ష్మీకాంతం కమలనయనం యోగి హృద్ధ్యాన గమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకన నాథమ్

## పార్వతీ స్తుతి



సర్వ మంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్రయంబకే గౌరి నారాయణ నమోస్తుతి

## నవగ్రహ స్తుతి



ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శనిభ్యశ్చ రాహువే కేతవే నమః

## రామ స్తుతి



ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్ ।
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం ॥

## గీతా ధ్యానం



ఓం పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయం
వ్యాసేన గ్రథితాం పురాణము నినా మధ్యే మహాభారతమ్
అద్వైతామృత వర్షిణీం భగవతే భవద్వేషిణీమ్ ॥

(కలియుగములో గీతను ప్రతివారు చదువవలెను)

## శ్రీకృష్ణ స్తుతి



వసుదేవసుతం దేవం కంస చాణూర మర్దనమ్ ।
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

## ప్రాతః స్మరణకు

నిద్ర లేవగానే ముందుగా కుడి అరచేతిని చూస్తూ ఈ శ్లోకం పఠించవలెను.

శ్లో॥ కరాగ్రే వసతే లక్ష్మీ, కరమధ్యే సరస్వతీ, కరమూలేతు గోవిందః ప్రభాతే కరదర్శనమ్ ॥

వెంటనే భూదేవి ప్రార్థన చేయవలెను. పాదములు నేలపై పెట్టునప్పుడు ఈ క్రింది శ్లోకం చదువవలెను.

శ్లో॥ సముద్ర వసనే దేవి పర్వతస్తనమండలె
విష్ణుపత్ని నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే ॥

రాత్రిపూట నిద్రించునపుడు ముందుగా ఓం నమః శివాయం అని 11 మార్లు స్మరించి, నిద్రించవలెను.

క్రిందటి సంచికలో కుంభ లగ్నం / కుంభ రాశి, మీన లగ్నం / మీన రాశి వార్లకు జీవితంలో వచ్చు వ్యాధులు మరియు సూర్యోపాసన విధిని గురించి వ్రాశాను.

ఈ సంచికలో ప్రత్యేకముగా నవగ్రహములు చెడు స్థానములలో వుండి, చెడు ఫలితములు జరుగుచున్నప్పుడు ఆయా గ్రహముల శాంతి విధానము చేస్తూ, ఆయా గ్రహములకు సంబంధించిన ముఖ్యమైన స్తోత్రములు పఠించవలెను. ఈ సంచికలో రవి గ్రహ సంబంధ స్తోత్రములు వ్రాయుచున్నాను.



# సూర్య గ్రహ స్తోత్రములు

(రవి గ్రహమునకు ఆదివారము ఇష్టమైన వారం)



## 1. సూర్యస్తోత్రము

1. ప్రాతఃకాలే భవేత్ బ్రహ్మా - మధ్యాహ్నేంతు మహేశ్వరః
   సంధ్యాకాలే మహావిష్ణుం - త్రిమూర్తిస్తుదివాకరః ॥

2. వినతా తనయో దేవః - కర్మసాక్షీ సురేశ్వరః
   సప్తాశ్వః సప్త రజ్జుశ్చ - అరుణోమే ప్రసీదతు ।
   ఆదిత్యస్య నమస్కారం - యేకుర్వంతి దినే దినే
   జన్మాంతర సహస్రషు - దారిద్ర్యం నోపజాయతే ॥

## 2. సూర్య నమస్కారములు

ఉదయం సూర్య నమస్కారములు చేయుచూ, ఈ క్రింది సూర్య ద్వాదశ నామాలు మరియు శ్లోకం చదువవలెను.

ఓం మిత్రాయ నమః
ఓం రవయే నమః
ఓం సూర్యాయ నమః
ఓం భానవే నమః
ఓం ఖగాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం హిరణ్యగర్భాయ నమః
ఓం మరీచయే నమః
ఓం ఆదిత్యాయ నమః
ఓం సవిత్రే నమః
ఓం అర్కాయ నమః
ఓం భాస్కరాయ నమః
ఓం సవితృ సూర్యనారాయణాయ నమః



ఇవి సూర్యనమస్కారాలు చేసే మంత్రాలు.

## 3. సూర్యాష్టకము

శ్లో॥ ఆది దేవ నమస్తుభ్యమ్ । ప్రసీద మమభాస్కరా ।
దివాకర నమస్తుభ్యమ్ । ప్రభాకర నమోస్తుతే ॥

శ్లో॥ సప్తాశ్వరథ మారూఢం, ప్రచండం కశ్యపాత్మజం ।
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ లోహితం రథ మారూఢం, సర్వలోక పితామహం ।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥



శ్లో॥ త్రై గుణ్యంచ మహాశూరం బ్రహ్మావిష్ణు మహేశ్వరం ।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ బృంహితం తేజః పుంజం చవాయు రా కాశమేవచ ।
ప్రభుస్త్వం సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ బంధూక పుష్ప సంకాశం, హార కుండల భూషితం ।
ఏకచక్ర రథం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ తం సూర్యంలోకకర్తారం మహాతేజ ప్రదీపనం ।
మహా పాప హరం దేవం తం సూర్యం ప్రణమామ్యహం ॥

శ్లో॥ శ్రీ సూర్యం జగతాం నాథం జ్ఞానప్రకాశ మోక్షజం ।
మహాపాప హరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ సూర్యాష్టకం పఠేన్నిత్యం, గ్రహపీడా ప్రణాశనం ।
అపుత్రో లభతే పుత్రం, దరిద్రో ధనవాన్ భవేత్ ॥

శ్లో॥ ఆమిషం మధుపానంచ యఃకరోతి రవేర్దినే ।
సప్తజన్మ భవేద్రోగీ, జన్మజన్మ దరిద్రతా ॥

శ్లో॥ స్త్రీతైల మధు మాంసాని యేత్యజంతి రవేర్దినే ।
నవ్యాధి - శోక దారిద్ర్యం, సూర్యలోకం చగచ్ఛతి ॥

## 4. ఆదిత్య హృదయము

అస్య శ్రీ ఆదిత్య హృదయస్తోత్ర మహా మంత్రస్య అగస్త్య ఋషిః అనుష్టుప్ ఛందః ఆదిత్య హృదయభూతో భగవాన్ బ్రహ్మాదేవతా నిరస్తా విఘ్నతయా సర్వత్ర జయసిద్ధౌ వినియోగః ॥

తతోయుద్ధ పరిశ్రాంతం । సమరేచింతయా స్థితమ్
రావణం చాగ్రతో దృష్ట్వా । యుద్ధాయ సముపస్థితమ్ 1

దైవతశ్చ సమాగమ్య ద్రష్టు మభ్యాగతో రణమ్
ఉపగమ్యాబ్రవీద్రామ మగస్త్యో భగవన్ ఋషిః 2

తా. శ్రీరామ రావణయుద్ధమును చూడవలయునను కుతూహలము గల దేవతలతో భగవత్స్వరూపుడును సర్వము నెఱింగినవాడును నగు అగస్త్య మహర్షి వచ్చెను. శ్రీరామచంద్ర భగవానుడు యుద్ధమున నలసటనొంది, మరల యుద్ధమునకు వచ్చియున్న రావణుని గాంచి చింత నొందియున్న రాముని గాంచిన అగస్త్య మహర్షి రాముని చెంతకువచ్చి యిట్లు పలికెను. అగస్త్య ఉవాచ :

రామ రామ మహాబాహో శృణు గుహ్యం సనాతనమ్
యేన సర్వానరీన్ వత్స సమరే విజయిష్యసి 3

ఆదిత్య హృదయం పుణ్యం సర్వశత్రు వినాశనమ్
జయావహం జపేన్నిత్య మక్షయం పరమం శుభమ్ 4

సర్వమంగళ మాంగళ్యం సర్వపాప ప్రణాశనమ్
చిన్తాశోక ప్రశమన మాయుర్వర్ధన ముత్తమమ్ 5

Rainbow Dental Practice
Shop 5 / 7 Murray Rose Ave, Sydney Olympic Park
info@rainbowdental.com.au 02 8021 5285
www.rainbowdental.com.au
Dr. Shalini Sunkara
GAP Free Check Up & Clean
Open 7days

తా. రామా! రామా! మహాబాహుడా! వత్సా! దేనిచేత యుద్ధము నందు శత్రువుల నందరను జయింపగలవో అట్టి పరమ రహస్యంబును వేదమువలె నిత్యమును పవిత్రమైనదియును, శత్రువులనందఱిని నశింపజేయునదియు, జయమును కలుగజేయు నదియును, నాశనములేని ఫలము నిచునదియు. పరమ పావనమైనది యును, సర్వమంగళములకు మంగళ మయినదియును, సకల పాపములను హరించునదియును, శ్రేష్ఠమయినదియు నగు ఆదిత్యహృదయ మనెడి స్తోత్రమును నీకుదేశించెదను వినుము. ఎల్లప్పుడు జపించవలయును.

**రశ్మిమన్తం సముద్యన్తం దేవాసుర నమస్కృతమ్**
**పూజయస్వ వివస్వన్తం భాస్కరం భువనేశ్వరమ్** **6**

తా. ప్రశస్తములగు కిరణములుగలవాడు, అర్థోదయాదులు లేక చక్కగా నుదయించువాడును, దేవాసురులచే నమస్కరింపబడుచున్నవాడును, తన తేజస్సుచే నితర తేజమును మఱుగు పరచవాడును, సకలలోకములకు ప్రభువగు ఆదిత్యుని పూజింపుము.

**సర్వదేవాత్మకో హ్యేష స్తేజస్వీ రశ్మిభావనః**
**ఏషదేవాసుర గణాన్ లోకాన్ పాతి గభస్తిభిః** **7**

తా. ఈ ఆదిత్యుడే సర్వదేవత్మాకుడును, తేజస్వియును, రశ్మిభావనుండును. తన కిరణములచేత దేవాసుర గణంబులను లోకములను సంరక్షించు చుండును.

**ఏషబ్రహ్మా చ విష్ణుశ్చ శివస్కందః ప్రజాపతిః**
**మహేంద్రో ధనదః కాలోయమస్సోమోహ్యాపాంపతిః** **8**

తా. ఈ ఆదిత్యుడే బ్రహ్మమును, విష్ణువును, శివుడును, కుమార స్వామియును, నవప్రజాపతులును, మహేంద్రుడును, కుబేరుడును, కాలుడును, యముడును, సోముడును, వరుణుడును అగుచున్నాడు.

**పితరో వసవ స్సాధ్యా హ్యశ్వినౌ మరుతో మనుః**
**వాయుర్వహ్నిః ప్రజాః ప్రాణా ఋతుకర్తా ప్రభాకరః** **9**

తా. ఈ ఆదిత్యుడే అగ్నిష్యాత్తాది పితృదేవతలును, అష్టవసువులును సాధ్యులనబడువారును దేవవేద్యులకు, అశ్వనీదేవతలను, మరుద్గణములును, పదునాలుగు మన్వంతరాధిపతులును. వాయువును, అగ్నిదేవుడును, గొప్ప పుట్టుక కల ప్రాణుల స్వరూపుడును, ప్రాణయాత్ర ప్రవర్తకుడును ఋతువులకు కర్తయును, ప్రభాకరుండును అగుచున్నాడు. (ప్రభాకరుడు- కాంతిని కలుగ జేయువాడు.)

**ఆదిత్య స్సవితా సూర్యః ఖగః పూషాగభస్తిమాన్**
**సువర్ణ సదృశోభానుః హిరణ్యరేతా దివాకరః ॥** **10**

తా. ఓసూర్యభగవానుడా! నీవు ఆదిత్యుడవు, సర్వప్రేరకుడవు, సూర్యుడవు, ఆకాశమున సంచరించువాడవు, పోషించువాడవు భస్తిమంతుడవు, బంగారు ఛాయగలవాడవు, ప్రకాశించువాడవు. హిరణ్యరేతసుడవు దినాకరుడవయి ఉన్నావు.

**హరిదశ్వ స్సహస్రార్చి సప్తసప్తి ర్మరీచిమాన్**
**తిమిరోర్మథన శంభు స్త్వష్టా మార్తాండ అంశుమాన్ ॥** **11**

తా. నీవు ఆకాశమునకుగూడ కారభూతుడవు. భక్తుల అజ్ఞానాంధకారమును బోగొట్టువాడవు, సకల వేదవేదాంతార్థము గల అధికమైన వృష్టిని వర్షించువాడవు, సముద్రజలములందుండువాడవు, ఆకాశమార్గమున త్వరగా బోవువాడవువై అయియున్నావు.

❖❖❖❖❖

SoftLabs® Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT : SREENI PILLAMARRI P: 0410 756 040 | E :BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA

హిరణ్యగర్భ శ్శిశిర స్తపనో భాస్కరో రవిః
అగ్నిగర్భో௨దితేః పుత్రః శంఖ శ్శిశిరనాశనః ॥ 12

తా. నీవు సహితము రమణీయమగు అంతఃకరణము గలవాడవు తాపత్రయసంతప్తులగు వారలను విశ్రమించు ప్రదేశమువలె సుఖమును కలగజేయువాడు నిన్నాశ్రయించిన భక్తుల యొక్క శత్రువులను తపింప జేయువాడవును సర్వవస్తు సాక్షాత్కార హేతుభూతుడవు అందరిచే కొనియాడ బడువాడవు, అగ్ని గర్భమునందు గలవాడవు, అదితికి పుత్రునిగా నవతరించిన వాడవు, హృదయమునందు అఖండానందముగలవాడవు, సూర్య రూపమున మంచును నశింపజేయువాడవునై యుంటివి.

వ్యోమనాథ స్తమోభేదీ ఋగ్యజుస్సామ పారగః
ఘనవృష్టి రపాంమిత్రో వింధ్యవీథీ ప్లవంగమః ॥ 13

తా. నీవు ఆకాశమునకుగూడ కారణభూతుడవు. భక్తుల అజ్ఞానాంధకారమును బోగొట్టువాడవు, సకల వేదవేదాంతార్థ గమ్యుడవు అధికమైన వృష్టిని వరించువాడవు, సముద్రములందుండువాడవు, ఆకాశమార్గమున త్వరగా బోవువాడవును అయియున్నావు.

ఆతపీ మండలీ మృత్యుః పింగళ స్సర్వతాపనః
రవి(కవి)ర్విశ్వో మహాతేజా రక్త స్సర్వభవోద్భవః ॥ 14

తా. నీవు ఎండగలవాడవు, గుండ్రమయినబింభాకారము గలవాడవు జగత్సంహారము నొనర్చువాడవు, మధ్యాహ్న కాలమునందు తపింపజేయు వాడవు, పండితుడవు, ప్రపంచమును నిర్వ హించువాడవు గొప్పతేజస్సు గలవాడవు జగత్పరిపాలనము నందరియందు సమమయిన అనురాగంగల అందరియొక్క సంసారమునకు కారణభూతుడై ఉంటివి.

నక్షత్ర గ్రహతారాణా మధిపో విశ్వభావనః
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మ నమోస్తుతే ॥ 15

తా. నీవు నక్షత్ర గ్రహతారకు ప్రభుడవు, ప్రపంచమును నిలిపి యుండువాడవు, తేజోవంతులలో మిక్కిలి తేజస్సుకలవాడవు, పన్నెండు విధములగు ఆకారములు కలవాడైన నీకు నమస్కార మగు గాక!

నమః పూర్వాయ గిరయే పశ్చిమే గిరయే నమః
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః ॥ 16

తా. తూర్పుదిశయందున్న పూర్వ పర్వత స్వరూపుడవగు నీకొరకు నమస్కారము. పశ్చిమ దిశయందున్న పశ్చిమ పర్వత స్వరూపుడవగు నీకు నమస్కారము. జ్యోతిర్గణములకు ప్రభువగు నీకు నమస్కారము పగటికి అధిపతివగు నీకు నమస్కారము.

జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః
నమో నమ స్సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః 17

తా. జయుడవు ద్వారపాలకునియందుగల పరమాత్మ స్వరూపుడవు పచ్చని గుఱ్ఱములుగలవాడవగు నీకు నమస్కారము, ఓ వేయి కిరణ ములుగలవాడా నీకు నమస్కారము అదితి పుత్రుడవగు నీకొరకు నమస్కారము నమస్కారము.

నమః ఉగ్రాయ వీరాయ సారంగాయ నమో నమః
నమః పద్మప్రబోధాయ మార్తాండాయ నమో నమః 18

తా. ఉగ్రుడవైనట్టియు, వీరుడవైనట్టియు, నీకొరకు నమస్కారము, శీఘ్రముగా సంచరించునట్టి నీకొరకు అనేక వందనములు పద్మములను వికసింప జేయునట్టి నీకువందనములు సర్వసమర్థడవగు నీకనేక వందనములు.

బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్యవర్చసే
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః 19

తా. సృష్టి, స్థితి, లయ కర్తలగు త్రిమూర్తులకు స్వరూపుండవును సూర్యుండవును, ఆదిత్యరూపమగు తేజస్సుగలవాడవును. కాంతి కలిగినట్టి సర్వసంహారమొనర్చువాడవు, భయంకర స్వరూపుడగు నీకు వందనం.

తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయామితాత్మనే
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః 20

తా. చీకటిని పోగొట్టువాడవును మంచును పారద్రోలువాడవును, శత్రు సంహారకుడవును, దేశకాల పరిస్థితి రహిత, స్వరూపముగలవాడవును కృతఘ్నులగు వారలను సంహరించువాడవును, చిదానంద జ్యోతిస్వరూపుండవును, జ్యోతిర్గణములకు అధిపతియునగు నీకు నమస్కారము.

తప్త చామీకరా భాయ వహ్నాయే విశ్వకర్మణే
సమస్తమోஉభి విఘ్నాయ రవయే (రుచయే) లోకసాక్షిణే ॥ 21

తా. పుటము చేసిన బంగారముయొక్క ఛాయవంటి ఛాయగల వాడవును అగ్గిరూపమున దేవతలకు హవిస్సును పొందించేవాడవును సకల జగత్కర్తవును, అంధకారమును నశింపజేయువాడవును, కాంతిగల వాడవును, లోకులు గావించు పుణ్యపాప కర్మలను సాక్షిభూతుండవై చూచునట్టివాడవును అగు నీకొరకు నమస్కారము.

నాశయ త్యేషవై భూతం తదేవ సృజతి ప్రభుః
పాయత్యేష తపత్యేష వర్షత్యేష గభస్తిభిః 22

తా. ఈ ఆదిత్యుడే ప్రపంచమును మహాప్రళయకాలమందు నశింప జేయుచున్నాడు మరల ఆ ప్రపంచమును సృష్టించు చున్నాడు. తన కిరణములచే సకలజగమును శోషింపజేయుచున్నాడు. ప్రకాశింపజేయు చున్నాడు వర్షమును వర్షింపజేయు చున్నాడు.

ఏష సుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః
ఏషచైవాగ్ని హోత్రంచ ఫలం చైవాగ్నిహోత్రిణామ్ ॥ 23

తా. భూతములు నిద్రించియునపుడును ఇతడా భూతముల యందన్నిటి యందును వ్యాపించియుండి మెలకువగా నుండును, అగ్ని హోత్రము యొక్క ఫలములను ఈ మహాపురుషుడై యుండెను.

వేదాశ్చ క్రతవశ్చైవ క్రతూనాం ఫలమేవచ
యాని కృత్యాని లోకేషు సర్వఏష రవిః ప్రభుః 24

తా. ఇతడే వేదములు, ఇతడే యజ్ఞములు, యజ్ఞములచే పొందదగిన ఫలమును ఇతడే అయియుండెను మరియు లోకంబున నేయే కర్మలుజేయబడుచున్నవో వాని కన్నిటికిని సర్వాత్మకుండవైన సూర్యమండలాంతర్వర్తి యగు హిరణ్మయ పురుషుడను నియామకుడును ఫలప్రదాతయునై యుండెను.

ఏవమాపత్సుకృచ్ఛ్రేషు కాంతారేషు భయేషు చ
కీర్తయన్ పురుషః కశ్చి న్నావసీదతి రాఘవ 25

తా. ఓ రాఘవా! ఈ ఆదిత్య హృదయమును కష్టకాలమందును, భయంకరములైన భరింపశక్యముగానట్టి మార్గముల యందును ఎప్పుడైనను జపించిన యెడల వానికి కష్టమెన్నటికిని కలుగజాలదు.

**పూజయస్వైన మేకాగ్రో దేవదేవం జగత్పతిమ్**
**ఏత త్రిగుణితం జప్త్వా యుద్ధేషు విజయిష్యసి ॥** 26

తా. ఓ శ్రీరామా! ఏకాగ్రమగు మనసుతో లోకపాలకుడును, దేవ దేవుడు నగు ఆదిత్యుని పూజింపుము. ఈ ఆదిత్య స్తోత్రమును ముమ్మారు జపించినచో నీకు యుద్ధరంగమునందు జయము సిద్ధించగలదు.

**అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి**
**ఏవముక్త్వా తదాగస్త్యో జగామ చ యథాగతిమ్ ॥** 27

తా. ఆజానుబాహుడవగు ఓ శ్రీరామా! నీవీ సమయమునందు రావణుని తప్పక చంపగలవు అని చెప్పి అగస్త్యమహర్షి వచ్చిన విధముగా వెడలిపోయెను.

**ఏతచ్ఛ్రుత్వా మహాతేజా నష్టశోకోఽ భవత్తదా**
**ధారయామాస సుప్రీతో రాఘవః ప్రయతాత్మవాన్ ॥** 28

తా. మహాపరాక్రమశాలియగు రామభద్రుడు అగస్త్య ప్రోక్తమగు ఈ ఆదిత్య హృదయమును తత్ఫలమును వినినంతనే హృదయమందలి చింత తొలగి పరిశుద్ధమగు మనస్సుతో సూర్యభగవానుని ధ్యానించెను.

**ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వా తు పరం హర్షమవాప్తవాన్**
**త్రిరాచమ్య శుచిర్భూత్వా ధనురాదాయ వీర్యవాన్ ॥** 29

తా. పరాక్రమశాలియగు శ్రీరాముడు ముమ్మారాచమనం చేసి పవిత్రుడై సూర్యదేవుని చూచుచు దీనిని పఠించి ధనస్సు ధరించి అధికమగు సంతోషమును పొందెను.

**రావణంప్రేక్ష్య హృష్టాత్మాయుద్ధాయ సముపాగమత్**
**సర్వయత్నేన మహతావథే తస్యదృతో (తో) భవత్ ॥** 30

తా. పిదప యుద్ధరంగమునందు రావణునిజూచి సంత సించినవాడై సకల ప్రయత్నములచేతను రావణునినేడు చంప వలెనని నిశ్చయించు కొనెను.

**అథరవిరవద న్నిరీక్ష్య రామం**
**ముదితమనాః పరమం ప్రహృష్యమాణః**
**నిశిచరపతి సంక్షయం విదిత్వా**
**సురగణ మధ్యగతో వచస్త్వరేతి ॥** 31

తా. శ్రీరామచంద్రుడు శుచిర్భూతుడై ఆదిత్య హృదయము పఠించిన తరువాత సూర్యదేవుడు మిక్కిలి సంతుష్టుడై దేవతా బృంద మధ్యవర్తియై శ్రీరాముని సమీపించి శ్రీరామా! రావణునకు అవసాన కాలము సమీపించినది. వీడు నేడు చనిపోవుట నిశ్చయము, నీవు త్వరపడి యుద్ధం చేయుము అని పలికెను.

**ఇతి శ్రీమద్రామాయణే, యుద్ధకాండే, సప్తోత్తర శతతమస్సర్గః**

## 5. రవి గ్రహ స్తోత్రమ్

**జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం,**
**తమోఘ్నం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం.**

**ఈ శ్లోకమును ఆదివారంనాడు 6 సార్లు పఠించవలెను.**

# 6. శ్రీ సూర్యనారాయణ దండకమ్

శ్రీ సూర్యనారాయణా! వేదాపారాయణా! లోకరక్షామణీ! దైవచూదామణీ! ఆత్మరక్షామణీ! త్వం నమోపాప శిక్షా! నమో విశ్వకర్తా! నమో విశ్వభర్తా ! నమో దేవతా చక్రవర్తీ! పరబ్రహ్మామూర్తీ! త్రిలోకైక నాథా! మహా భూత భేదంబులున్నీవయై బ్రోచు వెల్లప్పుడున్ భాస్కరా! హస్కరా పద్మినీ వల్లభా! గానలోలా! త్రిమూర్తి స్వరూపా! విరూపాక్ష నేత్రా! మహాదివ్యగాత్రా! అచింత్యావతారా! నిరాకారధీరా! పరా కయ్యయోయయ్య! తాపత్రయాభీల దావాగ్ని, రుద్రా తనూద్భూత మింపార, దుర్ధాంత నిర్దూత నిస్సార గంభీర సంభావితానేక నీరంబులన్ దాకి, ఏకాకినై చిక్కి ఏదిక్కులం గాన గాలేకుయున్నాద, నీవాడనో తండ్రి, జేగీయమానాయ కటాక్షంబునన్ నన్ను కృపాదృష్టి వీక్షించి, వేగన్ కృపా దృష్టి చేతన్, మునీంద్రాదివంద్యా! జగన్నేత్ర మూర్తీ! ప్రచండ స్వరూపుండవై యుండి చందాంశు సారథ్యముందుండి యశ్వంబు లేడింటినిన్, దాన్నొంటిచక్రం బునుందాల్చి మార్తాండ రూపుండవై చెండవారాక్ష సాధీశులన్ గాంచి, కర్మానుసారంబు దోషంబులన్ ద్రుంచి, కీర్తిప్రతాపంబులన్ మించి నీదాసులన్గాంచి యిష్టార్థ ముల్కూర్తువో, దృష్టివేల్పా! మహాపాప కర్మాలకున్ ఆలయంబైన యీ దేహ భారంబు భారంబుగానీక, శూరోత్తమా! శ్రీ సహస్రాంశుడవైనట్టి! నీ కీర్తి కీర్తింప నేనేర్తునా ద్వాదశాత్మా! దయాళుత్వమున్జూపి, నా యాత్మ ఖేదంబులన్ బాపి, పోషింప నీవంతు, నిన్నున్ ప్రశంసింప నావంతు, నిన్నున్ శేష భాషాదివుల్ గానగాలేరు, నీ దివ్యరూప ప్రభావంబు గానంగ నేనంత నెల్లప్పుడున్, స్వల్పజీవుండ నౌదున్, మహాకష్టుడన్ నిష్ఠయున్ లేదు, నీ పాదపద్మంబులే సాక్షి, దుశ్చింతలన్ బాపి, నిశ్చింతగన్ జేయవే, కామితార్థ ప్రదాయీ మహిన్, నిన్ను కీర్తించి విన్నన్, మహాజన్మ జన్మాంతర వ్యాధి, దారిద్ర్య ముల్ పోయి, కామ్యార్థముల్ కొంగు బంగారు తంగేదు జున్నై, ఫలించున్గదా భాస్కరా! హస్కరా! సూర్యనారాయణా! దేవదేవా! నమస్తే నమస్తే నమః.

వచ్చే సంచికలో మిగతా గ్రహముల స్తోత్ర పారాయణ వ్రాస్తాను.

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు**

ఈ పై విషయములు వ్రాయుటకు నాకు అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ (సిడ్నీ) (ఆస్ట్రేలియా) వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



రచయిత :
పి.వి.యల్.కె.ప్రసాద్,
జ్యోతిష్యరత్న,
అయోధ్యానగర్ - 20-3/1-34,
గాంధీనగర్ (పి.ఓ.)
విజయవాడ - 520 003.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము,
ఇండియా.

విజయవాడ,
10/08/2018

Email : prasadastrologer.pp43@gmail.com
Cell: No. +61 9000909146

# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకనం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

**- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ**

శ్రీ శంకరులు వ్యాస అజ్ఞానుసారముగా విజయ యాత్రలో మొట్టమొదటిగా కుమారిలభట్టును జయించ దలచి శిష్యబృందంతో పుణ్య క్షేత్రము ప్రయాగ కు వెళ్ళెను. అక్కడ త్రివేణి సంగమం, స్నాన అనుష్టానములను పూర్తిచేసుకుని, తుషాగ్నిలో (వడ్ల ఊక నిప్పు) ప్రవేశించి కుమారిలభట్టు తన తనువును దహింప చేసుకుంటున్నాడనే వార్తను విని శిష్యులను వెంటబెట్టుకుని కుమారిలభట్టు దగ్గరకు వెళ్లాను. శంకరుల సమీపించే సరికి దహన బాధ తగ్గుట చే కనులు విప్పి చూసి, శంకర స్వామిని గాంచి ఆనందముతో స్వాగతము పలికి శిష్యులతో పూజ చేయించెను.

**శంకరులు,** "పండితాగ్రని ఈ విధముగా దహించుకొనుటకు కారణమేమి" అని ప్రశ్నించెను

**కుమారిలభట్టు:** దేశమంతటా బౌద్ధులు బయలుదేరి కర్మ మార్గమును వేద మార్గమును భ్రష్టు చేశారు. అప్పుడు ధర్మమార్గమును నిలిపి, వేద మార్గమును రక్షించుటకు , బౌద్ధ మత రహస్యములను తెలుసుకొనుటకు గాను ఆ విద్వాంసుల దగ్గర గ్రంథములు రహస్యముగా చదివి తెలుసుకున్నాను. ఆ సమయంలో ఒక బౌద్ధ మత ప్రచారకుడు వైదిక మతము తీవ్రంగా నిందించాడు, ఆనిందా వాక్యములు వినినంతనే నాకు కన్నీళ్ళు వచ్చాయి. అవి ఆ బౌద్ధులు చూసి నన్ను సందేహించి హింసింప తలుచుకుని ఒక ఎత్తైన ప్రదేశం నుంచి రాళ్లతో ఎగుడుదిగుడుగా భూమి పైకి తోసిరి. అప్పుడు భయపడి "**వేదములే ప్రమాణములైన కఠిన స్థలము మీద పడినను జీవించెదను గాక**" అంటూ పడి బ్రతికాను. దేహమునకు ఏ దెబ్బ తగలక పోయినా **వేదములే ప్రమాణములైన** అనే సందేహం ప్రయోగము వలన నా కంటికి దెబ్బ తగిలి కన్ను పోయింది. బౌద్ధ మత సిద్ధాంతాలు అన్నీ నేర్చుకుని వారికి ద్రోహం చేసి గురు ద్రోహినయ్యాను.

ఈ పాపమునకు ప్రాయశ్చిత్తము తుషాగ్ని ప్రవేశము అని తెలుసుకుని నేనే శిక్ష విధించుకుంటుంన్నాను. అప్పుడు శంకరులు, "**నీవు ద్రోహి కావు నా కమండలములోని జలముచే నిన్ను బ్రతికించెదను, నీవు కుమారసంభవుడవు, నీ కర్మ నిర్మూలించి నీచే నా సూత్ర భాష్యము నకు వార్తికము వ్రాయించే అనే భావనతో నేను ఇక్కడికి వచ్చి తిని**".

అప్పుడు కుమారిలభట్టు , మహాత్మ నువ్వు ఈశ్వర అవతారము నేనొక్కడినే కాదు జగములన్నింటినీ బ్రతికించగలవు, సందేహము లేదు కానీ నా సత్య పదమునకు హాని వచ్చును లోకులు వేరుగా భావింతురు. మాహిష్మతీ పురమున నాతో సమానుడైన శిష్యుడు, మండన మిశ్రుడు, మహా పండితుడు ఉన్నాడు. అతనిని జయించినచో దేశమంతయు జయించినవాడవు, నీ భాష్యమునకు అతడే వార్తిక వ్రాయు సమర్ధుడు నా పుణ్య విశేషము సకాలమున దర్శనమిచ్చివి, తారకోపదేశము చేసి నన్ను తరింపజేయుము, ఈ దేహమును విడిచెదను అని ప్రార్థించెను. శంకరులు బ్రహ్మోపదేశం చేసి కుమారిలభట్టు సద్గతి కలిగించెను.

శ్రీ శంకరులు మాహిష్మతి పుర సమీపంలోకి శిష్య సమేతంగా విచ్చేసి, మండన మిశ్రుడి గృహం ఎక్కడా అని విచారించగా, దారిలో వెళుతున్న దాసీలు, ఎవరి వాకిట్లో ఆడ చిలుకలు పంజరంలో ఉండి "**వేదము స్వతః ప్రమాణమా లేక పరతరః ప్రమాణమా, సుఖ దుఃఖాల ఫల ప్రదాత కర్మయా లేక పరమేశ్వరుడా**" అని పలుకుతూ ఉంటాయో ఆ ఇల్లే మండన మిశ్రుడి ఇల్లు అని చెప్పారు. మండన మిశ్రుడి ఇంటి తలుపులు మూసి ఉండగా శంకరులు యోగశక్తితో , విద్యా విశేషమైన కీర్తి తో ప్రకాశిస్తూ బ్రహ్మను బోలి యున్న మండన మిశ్రుని చూశారు. మండన మిశ్రుడి తపోమహిమచేత మహర్షిని వేదవ్యాసుని రప్పించి శ్రాద్ధము నిర్వహించడానికి వారిని నియంత్రించి వారి పాదములు కడుగుతున్నప్పుడు తాను శ్రార్ధ కర్మలు చేయు చుండగా, అనుకోకుండా వచ్చిన శంకరులను చూచి, శిఖా యజ్ఞోపవీతములు లేని శంకరుడు సన్యాసి గా గుర్తించి కర్మ కాలమున కర్మ భ్రష్టుని చూడవలసి వచ్చెనని కోపముతో శంకరునితో వాదమునకు దిగాను.

జైమిని వ్యాసమహర్షి ఇరువురు వాదమును వినుచుండిరి ఆ సమయంలో వ్యాసమహర్షి మండన మిశ్రుని చూసి, **వత్సా! స్వయముగా వచ్చిన అతిధిని ఆదరించక ఈ విధముగా అవమానపరచడం మంచిది కాదు ఆ మహాత్ముడు ఆత్మ తత్వము తెలిసినవాడు సమస్తమును వదిలిన వైరాగ్యశాలి. పండితులను దూషించుట సకల శాస్త్ర విరుద్ధము, "అభ్యాగతి స్వయం విష్ణుం"**, అను శాస్త్ర ప్రమాణము తెలిసిన వాడవు, గృహమునకు వచ్చిన అతిధిని గృహస్థు తప్పక పూజింప వలయును, కావున ఈ యతి స్వయముగా వచ్చిన శ్రీమన్నారాయణుడు గా గుర్తించి వీరికి అతిథిసేవ చేసి ఆసనము చూపించి గౌరవించు అని ఆజ్ఞాపించెను.

వ్యాసుల ఆజ్ఞప్రకారము మండన మిశ్రుడు వినయమును అవలంబించి అర్ఘ్య పాదాద్యుల నోసంగి భిక్షార్థము ప్రార్థించేను. అప్పుడు శంకరులు తాను అన్న భిక్ష కోసం రాలేదని తాను వాద భిక్ష కోరుతున్నానని చెప్పగా మండనుడు తనకు ప్రతివాది లభిస్తే వాదించాలనే కోరిక ఉంది కాబట్టి సంతోషంగా అంగీకరించాడు.

**||శ్రీ శ్రియాంబ సమేత శ్రియానంద నాథ పర్యంతాం వందే గురు పరంపరాం||**

**జయ జయ శంకర హర హర శంకర**

**జయ జయ శంకర హర హర శంకర**

సశేషం......



# సిడ్నీ తెలుగు బడిలో కొలువుతీరిన వినాయకులు













❖❖❖❖❖

## తెలుగు వవ్యాకరణము (ఛందశ్శాస్త్రం)

### తెలుగు వ్యాకరణము

**- శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్**



**ఛందశ్శాస్త్రం,,,,. ,,,,,(6 వ భాగము)**

7)అను నాసికాక్షరయతులు.,,,,,,,,,......

అను నాసికాక్షరాలైన  ఙ ఞ ణ న మ,,,,లలోనుండి  న.,ణ అనే అక్షరాలకు సంబందిచి వివరము తెలుపునది.

బిందు పూర్వకాలైన ◌ంట ◌ంఠ ◌ండ ◌ంఢ అనే టవర్గములోని నాలుగు అక్షరములు "న" అనే అక్షరముతోను.,,,బిందు పూర్వకాలైన ◌ంత ◌ంథ ◌ంద ◌ంధ అనే నాలుగు అక్షరములు "ణ" అనే అక్షరముతో యతి చెల్లటాన్ని అనునాసికాక్షరయతులు అందురు.

ఉదాహరణ ,,,,,,,,,..

మనుసంతతి మండన భం
డన నిర్జిత కార్తవీర్య నరనాయక ఖం
డన పంక్తి సందన నం
దన చందన శక్రవారణల సత్కీర్తీ

పైన తెలిపిన ఉదాహరములో రెండవ పాదము లోని "◌ం డ" అనెడి బిందు పూర్వాక్షరము నకారముతోను ,నాల్గవ పాదములోని" ◌ంద" అనెడి తవర్గములోని బిందు పూర్వాక్షరము ణ కారముతోను యతి చెల్లినది,

8)మువిభక్తియతి.,....,.,.,,.

డు,,,ము,,,,వు,,,లు,,ప్రదమా విభక్తి అని మనకు తెలుసు విటిలోని "ము" అనే విభక్తి అక్షరానికి "పు ఫూ బు భూ పొ ఫో బొ భో" అనే అక్షరాలతో యతి చెల్లటాన్ని ము విభక్తి యతి అంటారు

ఉదాహరణ .,..,

"పు"ష్కరము సూక్ష్మమద్యమ"ము"గ ననొనర్చె
"పు"ల్లపంకేరుహము వక్ర"ము"గ నొనర్చె
"బొం"డుమల్లెలు దరహాస"ము"గ నొనర్చె
"భో"జన్నుపనందనకు నిక్క"ము"గ నంజండు

పు పు బొ భో యసెడి నాలుగు పాదములలోని నాలుగు ప్రదమాక్షరాలకు యతిస్థానములోని ము అనెడి విభక్తి అక్షరానికి యతి చెల్లినది కావున ఇది ము విభక్తి యతిగా పేర్కొన బడినది.

9)ముకారయతి

విభక్తిగా వచ్చిన ముకారమునకే కాక స్వతసిద్ధముగాఉండెడి ముకారమునకు కూడ పు ఫూ బు భూ పొ ఫో బొ భో లు యతి చెల్లటం ముకార యతి

ఉదాహరణ ,,,,,,,,

"ముందు మీరెరిగిన భూతళాదుశు "
"ముం" ......భూ.,..,లకు యతిచెల్లినది.

ముత్తైపు ఝుల్లురల తోడి బుట్టట కొమ్మల్

పైన "ము"....కు "బు"తో యతి చెల్లినది,,,,కాని ము విభక్తి ము కాదు.,,,,,,

కావున ఇది ముకారయతి కి ఉదాహరణములైనవి..,

10)మవర్గవిరామము,..,,,,

బిందువుతో(నిండు సున్నతో) కూడిన ంయ ంర ంల ంశ ంష ఃస ంహ అనే అక్షరాలు మ కారముతో యతి చెల్లుటను మవర్గ యతి అందురు,

ఉదాహరణ ,,,

"మా"రుతాత్మజ డరిది స"ంయ"మి యనంగ
"మ"దన జనకుడు దనుజ స" ంహా"రుడనఁగ

"మ" " ంయ" లకు.,,,,,,,,,,,,మ"" ంహా "లకు యతి చెల్లినది,,కావున ఇది మవర్గ విరామము...

11)ఋజు యతులు,,..........

"య" "హ" ఇవి రెండును పరస్పరం యతి చెల్లటానినే ఋజుయతి అందురు,

ఉదాహరణ ...

"య"తులగు నపారశూర సం"హా"రయనగ
"హా"రముఖార్చిత పాదతో"య"జయనంగ

"య" కు " హ" తోను,........".హ " కు "య " తోను యతి చెల్లినది కావున ఋజుయతి అయినది,

12)ప్రత్యేకయతులు.........

సమాసమునందు (అది ,అవి) శబ్దములలోని అత్తునకు వృత్తిని లోపం బహుళముగా వచ్చుచున్నది.(వృత్తి అనగా సమాసము) సంధి జరిగినప్పుడు యడాగమము వఛ్చు చున్నది

ఉదాహరణ .,......

"అ"రయుశార్ఙ్గంబు హరిచేతి"య"దియునాగ
"ది"వ్య చాపంబు శూలి చే"తి" దియనంగ

మొదటి పాదం లో" అ "అనే మొదటి అక్షరానికి యతిస్థానములోని "య" అనే అక్షరానికి యతి చెల్లినది,(చేతియది యడాగమము వచ్చిన రూపము) రెండవ పాదములో "ది" కి "తి" తోయతి చెల్లినది(సంధి జరిగిన రూపము).

13)భిన్నయతులు,.,,,,,,,,,,,,,,.

ధాతువులకు ఇంచుక్ అనే ఆగమం ఏర్పడినప్పుడు ధరించు, ధరియించు అనే రెండు రూపాలు ఏర్పడతాయి,అలా ఏర్పడినప్పుడు ధరియించులోని యికారానికి దాని మిత్రాక్షరాలతో అనగా ఇకార సవర్ణ  అచ్చులతో యతి వేయడం భిన్నయతి అవుతుంది,అలాకాక "రి" అనే హల్లుకు యతి వేయటం పెఱయతి అవుతుంది.

ఉదాహరణ ........,,

"ఎ"దను లచ్చిని హరి ధరి"యి"ంచెననగ
"రి"పులనెల్లనుఃబోర హా"రి"ంచె ననగ

మొదటి పాదములో(ఎ,,,,,యి) యడాగమము వచ్చి భిన్నయతి అయినది.,,,రెండవ పాదమందు "రి" లమధ్యన యతి చెల్లి పెఱయతి అయినది,

14)ఏకతరయతులు,..,,....,........

"ర" "ఱ" అనే అక్షరాలు తమలో తామే యతి చెల్లుతాయి,"ర"ని లఘు రేఫం అనియు "ఱ"ని(బండిరా) అలఘు రేఫంము అనియు అందురు.

ఉదాహరణ .,,,,,,,,.

"రా"రబాలకృష్ణ "ర"చ్చలగమిగూడి

"ఱా"గయనుచు నిన్ను "ఱ"వ్వబెట్ట

ర,.... ర లకు ఱ .,...ఱ లకు మాత్రమే యతి చెల్లినది. కావున ఏకతరయతులైనవి.

15)అభేధయతులు,,,,,,,,..........

వకారానికి బకారముతోను......లకారానికి ళ తోను,,,ల డ లు పరస్పరం యతి చెల్లటాన్ని అభేద యతి అంటారు.

ఉదాహరణ .,,,,,,,......

"వ"సుమతీ కళత్ర "బ"కజైత్ర గానక
"లా"లసత్కలాప"డం"బగోప
"ల"లిత దేహ పింగ"ళ"పుర దక్షిణ గేహ
యనన భేద విరతుల ప్రమేయ

పై ఉదాహరము నందు వ కు బ తోను,,,,ల కు ళ తోను,,,,,లా కు డా తోను యతి చెల్లినది.

16)అభేదవర్గయతులు,,,,,,........

వ,,,,, బ లకు పరస్పరం యతి చెల్లటమే కాక ప వర్గ అక్షరాలైన ప ఫ బ భ లకు కూడ యతి మైత్రి చెల్లటం అభేదవర్గ యతి,

ఉదాహరణ ......

"పా"రతోపోయుక్తులైన "వా"రికి బడయన్

ప వ లకు యతి చెల్లినది ,

17)ఊష్మవిశ్రాంతులు,.,,,,,,,,,,,,

శ ష స హ అనెడి నాలుగు అక్షరములు ఊష్మములు కాని "హ" వీటిలో కలవదు.మిగిన శ ష స అనే 3అక్షరాలు ఒక దానితో ఒకటి యతి చెల్లును.

ఊష్మ విశ్రాతులు అంటారు,

ఉదాహరణ ,,,,,,

"శ"తమఖోపల భూపాను "షం"గ యనగ "ష"డ్జయుత వేణునాద ప్ర"సం"గ యనగ

పైన శ,,,ష లకు, ష,,,స..లకు యతి చెల్లినది,

18) సరసవళులు............
అ-య-హ ఒకదానితో ఒకటి,,,,,
శ-ష-స లకు చ-ఛ-జ-ఝ లతోను
న,,.,.ణ లు ఒకదానితో ఓకటి యతి చెల్లటాన్ని సరస వళి అంటారు.

ఉదాహరణ ,,,,,

"ణనలు చెల్లుకమల"నా"భయొండొంటికి
"అ"యహలమరియుండు "హ"స్తి వరద
"శ"షసలొందునండ్రు "చ"ఛజఝుంబులతోడ
"స"రస యతులనంగ "జ"లదిశయన

పై ఉదాహరణము పరిశీలించినచో,,,,ణ -అ -శ- స అనే నాలుగు పాదములలోని మొదటి అక్షరాలకు నాలుగు పాదములలోను యతిస్థానములలోగల నా హ -చ -జ అనెడి నాలుగు అక్షరములతో యతి చెల్లి సరస యతి అయినది,,.

19..సంయుక్త విశ్రామము
సంయుక్తాక్షరం యతి స్థానములో ఉన్న యెడల ఆ సంయుక్తాక్షరం లోని ఏ అక్షరానికి అయిన యతి వేయటమే సంయుక్త విశ్రామము.,,

ఉదా,,,,,,,,,"క్ష్మానాయక నీవు నన్నుగైకొని"

క్ష్మ అనే సంయుక్తాక్షరం లో క ష మ లున్నవి ఈ మూటిలో దేనికో ఒక దానికీ అదే అక్షరం కాని వాటి మిత్రాక్షరములకు గాని యతి  చెల్ల వలెను.

క అనేదానికి దాని మిత్రాక్షరమైన గై తో యతి చెల్లినది,

20.బహుయతినియతి
స్రగ్ధరాది(రగడలు మొదలైనవి )పాదాలలో అనేకచోట్ల యతి ని నిలుపవలసి వస్తుంది అప్పుడు సంయుక్తాక్షరం లోని ఏ అక్షరం తో యతి ప్రారంభం చేస్తామో మిగిలిన అన్ని చోట్ల అదే అక్షరం యతిగా వాడవలెను వేరొక అక్షరం వాడరాదు.

ఉదా,,
క్ష్మాపుత్రికాలోల "క"మనీయ గుణ జాల
"ఘ"ననీలయని చెప్ప"గా" బహు విరతులొప్పు

పై పాదము గమనించినచో,,,,క్ష్మా లోని క ష మ లలోని క ని గైకొని,, ,,,క ,,,,,ఖు.,,,,గా అనే వర్గజ యతి వేయ బడినది..,,,

III,,,,,ఉభయ వళులు.,

,ఇక్కడ "ఉభయ" అనే పదానికి రెండు అని అర్థం ,,మనము యతులను గురించి తెలుసు కొనుట ప్రారంభం చేసినపుడు, స్వరయతులు,,,కేవలం అచ్చులకు సంభందించిన యతులని
వ్యంజనయతులు,.,,కేవలం హల్లులకు సంబంధించిన యతులని తెలుసు కున్నాము ,,,,ఇప్పుడు అచ్చులకు హల్లులకు యతులు చెల్లించే పద్ధతి చూద్దాము,,ఇలాంటి యతులనే ఉభయవళులు అంటారు ఇవి,,12  రకాలు.,

1.యుష్మదస్మఛ్ఛబ్దయతి
2.పరరూపయతి
3.ప్రాది యతి
4.నిత్య సమాస విశ్రాంతి
5.దేశ్యనిత్యసమాసయతి
6.నిత్యయతి
7.రాగమసంధివళి
8.విభాగవళి
9.నామాఖండమిశ్రమం
10.పంచమీ విభక్తి విరామము
11.కాకుస్వరవళి
12.ప్లుతయుగ విశ్రామము,

1.యుష్మదస్మచ్ఛబ్దయతి,,,,,,

యుష్మద్,,,అస్మద్ మొ; శబ్దాలకు అచ్చుపరమై సంధి జరిగినచో ఆ సంధి అక్షరములోనని అచ్చుకు లేదా హల్లుకు గాని యతివేయటం యుష్మదస్మచ్ఛబ్దయతి .యుష్మత్+ఆననం**యుష్మదాననం

అస్మత్+ ఆజ్ఞ**అస్మదాజ్ఞ,
పై రెండింటి యందును దా అనే హల్లు నకు గాని వి

విడదిసినపుడుండే అచ్చుకు గాని యతి వేయవచ్చు,

2...పర రూప విరతులు.,....

శకందు మొదలైన శబ్దాలకు పరరూపసంధి జరుగుతుంది ,,అలాంటివి యతిస్థానంలో వచ్చినపుడు ఉబయ యతి చెల్లును అనగా అచ్చుకు లేదా హల్లుకు యతి చెల్లును

శక+అందుః******శకందుః

సీమ+అంతం*****సీమంతః

వేద+అండ******వేదండ

మార్త+అండ*****మార్తండ

సార+అంగః*****సారంగః

మనస్+ఈషా****మనీషా

పైన చూసినచో,,,సవర్ణదీర్ఘ,గుణ సంధులు వోగొట్టబడి పరరూపసంధి జరిగింది ఇలా జరిగిన చో అచ్చుకు లేదా హల్లుకు యతి వేయవచ్చు,,

.,,,,,,,,,,,,,,,,.,,.......,,,,,,,,,,,వే

దండ దండవిదారి ఘోరతరాసి భాసిభూజార్గళా

ద"కారము లోని అకారానికి తరాసి(తర+అసి)లోని రకారము మీద అకారానికి యతి చెల్లినది,,,,,

,,,,,,,,సశేషం,.

,,,,,,,,,సశేషం.,,,,

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# వినాయక చవితి యొక్క విశిష్టతలు-విశేషాలు

రచన : శ్రీమతి సోమంచి పద్మావతి, సిడ్నీ

ప్రార్థన : శుక్లాం బరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం |

ప్రసన్నవదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోప శాంతయే ||



సిద్ధి వినాయక చతుర్థి ఈనెల 13-9-2018వ తేదీన అనగా భాద్రపద శుద్ధ చవితి, గురువారం నాడు వచ్చింది. ఇంగ్లీష్ తేదీలు, సంవత్సరాలు మారుతాయి కాని తెలుగు మాసాలు తిథులు ఆ రోజు వచ్చే పండుగలు, పర్వదినాలు మారవు. తెలుగు సంవత్సారాల పేర్లు మారుతాయనుకోండి.

సకల సిద్ధి వినాయకుణ్ణి కొలువని వారంటూ హిందువులలో ఎవ్వరూ ఉండరు. వినాయకుణ్ణి ఒక గొప్ప శక్తివంత దేవునిగా కొలుస్తారు, ఆరాధిస్తారు. సకల గణాలకు అధ్యక్షుడు వినాయకుడు. సకల విఘ్నాలను దూరం చేసి ప్రారదోలి, అవిఘ్నంగా శుభంగా అందరి కార్యక్రమాలను జయప్రదంగా కొనసాగిస్తూ అందరి కోరికలను తీరుస్తాడు విఘ్నేశ్వరుడు. ఈ దేవుడినే వినాయకుడని, విఘ్నేశ్వరుడని, గణేష్ అని ఆయా పేర్లతో అందరూ వినాయక చతుర్థి నాడు పూజిస్తారు, ఆరాధిస్తారు.

ముఖ్యంగా వినాయక చవితిని హిందువులు అతి పవిత్రమైన పర్వదినంగా పరిగణిస్తారు. ఆ రోజు శుచిగా పవిత్ర భావంతో స్నాన పానాదులు కావించుకొని స్వామి వారికి ఒక పూజా స్థలమును కేటాయించుకొని పాలవిల్లులు కట్టి వాటికి ఫలములు, కాయలు, మొక్కజొన్న పొత్తులు మొదలగునవి కట్టి అలంకరించి ఆ పాలవెల్లి క్రింద వినాయక ప్రతిమను బియ్యంలో ప్రతిష్టించుకొని అనేక పత్రులతో అనగా వివిధ రకములైన ఆకులతో ఆ స్వామిని మనసార ఆరాధించుకొని భక్తితో కొలుచుకుంటారు.

ఈ వినాయకుని పూజలో అష్టోత్తరాలు చదువుతూ అనేక రకాల పత్రులతో పూజ చేయడం ఒక విశిష్టత. పూజా విధానంలో షోడశోపచార పూజలు చేసి తదుపరి "శమంతకమణోపాఖ్యానం" అనే కృష్ణుని, చంద్రుని గురించి కథను చదువుకుని అక్షింతలు శిరస్సుపై ఉంచుకోవడం ఒక విశిష్టత. అలా చేస్తే నీలాప నిందలు రావని, హిందువులలో ఒక ప్రగాఢ నమ్మకం. ఇది ఒక ఆచారంగా కొనసాగుతోంది.

వినాయకునికి నైవేద్యాలు సమర్పించడంలో కొన్ని విశిష్టమైన ప్రసాదాలు ఉన్నాయి. అవి వడపప్పు, పానకం, కొబ్బరితో పాటు ఉండ్రాళ్ళు అనగా కుడుములు, జిల్లేడికాయలు, పరమాన్నం, పాల తాలికలు, పప్పు, బెల్లంతో ఉండ్రాళ్ళు, పనసాకులతో కుట్టిన బుట్టలు మొదలగునవి నైవేద్యంగా పెడతారు. ఎవరి ప్రాంతంవారు వారి ఆనవాయితి బట్టికూడా ఈ ప్రసాదాలు తయారుచేసి నైవేద్యం పెడతారు.

ఉభయగోదావరి జిల్లాలలో అనగా తూర్పు, పశ్చిమ జిల్లాలలో బియ్యపు రవ్వలో శనగపప్పు కాని పెసరపప్పు కాని వేసి ఉడికించి నెయ్యి వేసి ఉండ్రాళ్ళు గా గుండ్రం గా ఉండలు చేసి నైవేద్యం పెడతారు. అలాగే కొబ్బరి కోరు బెల్లం పొడి కలిపి వేయించి ఉండలు చేసి తదుపరి బియ్యంపిండి ఉడికించి అందులో ఈ కొబ్బరి బెల్లపు మిశ్రమ ఉండలు పెట్టి కోలగా దగ్గరగా నొక్కి జిల్లేడుకాయలుగా నైవేద్యం పెడతారు. ఇలాగే బియ్యపు పిండితోగాని, గోధుమపిండితో కాని తాలికలుగా చేసి పాలు కాచి పరమాన్నంగా తయారుచేసి అందులో ఈ తాలికలు ఉడికిస్తారు.

ఇలాగే శనగపప్పు ఉడికించి అందులో బెల్లం వేసి తయారు చేసిన పదార్థంలో బియ్యంపిండి తో గాని గోధుమపిండితో గాని చేసిన తాలికలు మరియు ఉండలు గా చేసిన పదార్థాన్ని అందులో వేసి ఉడికించి నైవేద్యంగా పెడతారు. దీనినే పప్పు తాలికలు పప్పు ఉండ్రాళ్ళు అంటారు.

ఉత్తరాంధ్రలో పనసాకులతో బుట్టలు కుట్టి అందలో ఇడ్లి పిండి పోసి ఆవిరి మీద ఉడికించి తరువాత ఆకులు వేరి చేసి అందులో ఇడ్లీగా ఉడికిన పదార్థాన్ని నైవేద్యంగా పెడతారు. ఎవరి ప్రాంతీయ వంటలు వారివి. అందరి వంటలూ గౌరవించవలసినవే.

ఎవరు ఏది చేసినా ముఖ్యంగా భగవంతునికి కావలసినవి భక్తి, శ్రద్ధలు. ఎవరి ఆనందానికి తగినట్టి వారు వినాయకునికి పూజ చేసికొని మనసుని ప్రశాంతంగా ఉంచుకొని ఆ దేవుని అనుగ్రహానికి పాత్రులు కావాలి.

**సర్వేజనః సుఖినోభవంతు**

❖❖❖❖❖

## "మీ చేతిలోనే మీ గడియారం" (Time Management Skills)

శ్రీ అమరనాథ్ జగర్లపూడి- కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, హైద్రాబాద్ -9849545257



జీవితంలో అనుకున్న స్థాయికి ఎదగాలనుకునే వారు, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనుకునే వారు మొట్ట మొదటగా గుర్తుంచుకోవలసింది మనతో నడిచే సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవటం. జీవితంలో మనం సాధించాల్సిన అనేకానేక విజయాలకు, మనల్ని మనగా నిరూపించుకుంటూ మన ఔన్నత్యాన్ని పెంచుకుంటూ, ప్రతి క్షణం మన ఎదిగే అవకాశానికి ప్రకృతి ప్రసాదించిన ఒక గొప్ప వరం సమయం!

కాలానికి కళ్లెం వేయలేము కానీ కాలం విలువ తెలిసుకొని దానిని వినియోగించుకోవడంలో పోటీపడగలం. ఈ కాల వినియోగాన్ని పెద్దలైనా,పిన్నలైన క్రమశిక్షణతో వినియోగించుకున్నప్పుడే మన చేసే ప్రయత్నాలలో ఫలితాలు అనుకూలంగా ఉంటాయి. గడిచిన కాలం వెనక్కి రాదు మనతో జరిగే ప్రతి క్షణం మనకు విలువైనదే. పది రూపాయలు పోతే 10కోట్లు సంపాదించవచ్చు కాని పది సెకన్లను పది కోట్లు ఇచ్చినా కొనలేము కాలాన్ని క్రమశిక్షణతో వినియోగించాలనుకొనే ప్రతి ఒక్కరూ ఈ సూత్రాన్ని గుర్తుంచుకొని కాల వినియోగాన్ని కచ్చితమైన ప్రయత్నాలతో చిన్నతనం నుండే అలవాటుగా చేసికోవాలి. అందుకే సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవటం కూడా ఒక కళే! (Time Management is an Art)

మనలో చాలామంది తెలిసో తెలియకో జీవితంలో చాలా సమయాన్ని వృధా చేస్తుంటాం ! దీని వలన జీవితం లో పొందబోయే ఫలితాలు తృటిలో తప్పి పోవటమో లేదా చేదు ఫలితాలు పొందటమే జరుగుతుంటుంది. ఈరకమైన చేదు ఫలితాలు సహజంగానే మన మానసిక పరిస్థితులను గందరగోళంలోకి నెడతాయి. దీనికి ప్రధాన కారణం చేసే ప్రయత్నం సరియిన సమయంలో చేయకపోతే పొందే ఫలితాలు ప్రతికూలంగానే ఉంటాయి. అందుకే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఉండదు. ఉదాహరణగా ఇంటర్వ్యూ లో సామాజిక,సాంఘిక అంశాల మీద అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేకపోతే ఒక్కోసారి వుద్యోగం రాక పోవచ్చు వీటి గురించి అప్పటి కప్పుడు తెలుసుకొనే అవకాశముంటుందా? కచ్చితంగా ఉండదు! అందుకనే దినపత్రిక నిత్యం చదివే అలవాటు చేసుకుంటే సమస్యను సులువుగా అధికమించవచ్చు. అలాగే పాఠ్యాంశాలకు సంబందించినవైనా సరే! అందుకే మనకున్న 24 గంటల సమయంలో ఏ పని? ఎప్పుడు? ఎలా? ఎందుకు? అనే ప్రాధాన్యతలు కల్పించుకోవాలి.

ఈనాటి ఈ పోటీ ప్రపంచంలో ముఖ్యంగా మన యువత అకడమిక్ పరీక్షలలో ,పోటీ పరీక్షలలో లేదా ఉద్యోగ ఇంటర్వ్యూ లో ఉద్వేగ పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తోంది దీనికి ప్రధాన కారణం లక్ష్య సాధనకు కావలసిన సమయాన్ని సక్రమంగా వినియోగించుకోలేక పోవటం ఒకటైతే చివరి నిమిషంలో ఫలితాల కోసం ప్రయత్నాలు ప్రారంభించటం. ప్రతి ఒక్కరు దీనిని గురుంచి ఎవరికి వారే పరిశీలించుకోవాల్సి ఉంది. సరే కరిగిన కాలాన్ని వెనక్కి తేలేము కనీసం మన ముందున్న ప్రతి అవకాశాన్ని కాలంతో ముడి పెట్టి కదులుదాం! దీని అర్ధం ప్రతి క్షణం సరదా సంతోషాలను ప్రక్కన పెట్టి ప్రతి నిమిషం చదువుపైనే

, చేసే వుద్యోగం పైనా దృష్టి పెట్టమని కాదు ఏ పని ఎప్పుడు అనే అనే ప్రణాళికా బద్ధంగా సమయాన్ని వినియోగించుకుంటూ సమయాన్ని వృధా చేయటం ఆపాలి.

ఈనాడు దాదాపు విద్యార్థి దశ నుండే సెల్ ఫోన్స్ చేతికి ఒక అలంకారంగా అవధులు లేని మాటలతో మరియు నెట్ చాటింగ్స్లతో ఎక్కువ కాలం గడచి పోతోంది. దీని వలన జీవన గమనానికి సంబంధించిన ఎన్ని విషయాలు తెలిసుకుంటున్నామో గాని అంతకు మించి మానసిక సమతూల్యతలు, ,మానసిక స్థితిగతులలో అనేకానేక మార్పులు చోటు చేసుకుంటున్నాయనేది వాస్తవం. అంతేకాదు సహజంగా మనలో మనకు ఏర్పడే జ్ఞాపకశక్తి యొక్క స్థితి కూడా దెబ్బతినే పరిస్థితులు దాపురిస్తున్నయ్ ఇందులో ప్రధానంగా అనవసరమైన వ్యాపకాల వలన నేర్చుకోవాల్సిన విషయాలను సరైన సమయం లో నేర్చుకోకపోవటం వలన మొదటిది సమయం వృధా, రెండోది దక్కవలసిన అవకాశాలు చేజారిపోవటం ఆలోచించండి! ఇందులోని వాస్తవాన్ని! అందుకే గడచినా కాలం వెనక్కి రాలేదు మనల్ని ముందుకు తీసుకుపోలేదు. అందుకే కాలాన్ని వినియగించుకోవటం నిజంగానే ఒక గొప్ప నైపుణ్యం!

సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవడంలో మన కంటూ మనం కొన్ని ప్రాధాన్యతలు రూపొందించుకుంటూ ఏ సమయంలో ఏ పని అనే విధానాన్ని మనలో క్రమశిక్షణ తో పెంపొందించటమే కాకుండా సక్రమంగా సమయాన్ని వినియోగించుకుంటూ అనుకున్న ఫలితాలు సాధించ వచ్చు. ఇందులో విద్యార్థులైనా, ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్న యువత యైనా, ఆటలలో నిపుణత పెంచుకోవాలనుకునే వారైనా, ఉద్యోగంలో ఉన్నత పదవులు ఆశించేవారైనా, వ్యాపారాన్ని ప్రారంభించే వారైనా లేదా వున్నా వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలనుకున్నవారైనా ఎవరైనా సరే సమయపాలనే అనుకూల ఫలితాలను సాధించి పెడుతుంది.

## చేయవలసినవి:

1.ఏ పని ముందు ఏ పని తరవాత అనే ప్రాధాన్యతలు రూపొందించుకోవటం చాలా అవసరమైనది. దీనివలన ముందుగా చేయవలసిన పని పైనే మన సమయాన్ని వినియోగించుకోవచ్చు.

2.చేయబోయే పనిపట్ల అవగాహన పెంపొందించుకోవడం. దీనివల్ల పని పట్ల కలిగే స్పష్టతతో అనుకున్న సమయంలో పనిని పూర్తి చేయవచ్చు.

3. అనుకున్న పని కొనసాగుతున్న సమయంలో ఇతరత్రా వేరే పనులలో వేలు పెట్టరాదు. దీనివల్ల మొదటగా సాగుతులున్న పని చెడిపోయే ప్రమాదముంది.

4. పని కొనసాగింపులో ఎదురయ్యే అనుకూల ప్రతికూల అంశాల అంచనాలు కూడా తప్పనిసరి దీనివల్ల ప్రతికూల అంశాలను ముందుగానే అధికమించి అవకాశం ఉంటుంది. దీనికి అవసరాన్ని బట్టి అనుభవజ్ఞుల సలహాలు తప్పనిసరి!

5. మొదలు పెట్టిన పనిని ఎప్పటి కప్పుడు సమీక్షించుకోవాల్సి వుంటుంది. దీనివలన మన ప్రయత్నాలలో లోపాలను వెంట వెంటనే సరిదిద్దుకొనే అవకాశం ఉంటుంది. దీనివలన అనుకున్న పని అనుకున్నట్లు గా పూర్తి అవుతుంది.

6.నేర్చుకొనే అవకాశం ఎక్కువగా విద్యార్థి దశలోనే ఉంటుంది అందుకే మార్కుల కోసం చదువు కాదు సామాజిక, సాంఘిక అంశాలపై అవగాహనపై పట్టు పెంచుకొనే ప్రయత్నం కోసం కొంత సమయాన్ని తప్పనిసరిగా కేటాయించాలి. దానికై దినపత్రికల పఠనం, మానసిక అభివృద్ధికి తోడ్పడే పుస్తకాల పఠనానికి రోజులో కొంత సమయాన్ని తప్పనిసరిగా కేటాయించాలి.

## చేయకూడనివి:

1.ముఖ్యంగా ఈనాటి విద్యార్థి, యువతరం ప్రధానంగా గుర్తుంచుకోవాల్సింది ఆధునిక సాంకేతిక (సెల్ ఫోన్స్, ఇంటర్నెట్ విహారాలు)పరిజ్ఞానాన్ని సమతుల్యంతో వినియోగించుకోవాలి ఇప్పుడు చేసే ఒక్క క్షణం వృధా కూడా భవిష్యత్ ఎదుగుదలలో అందుకోవాల్సిన అవకాశాలకు ఆటంకంగామారతాయి.


2.అనవసర వినోద కార్యక్రమాలు, భావోద్వేగాలకు గురిచేసే కార్య కలాపాలు పట్ల సమయాన్ని విచక్షణతో వినియోగించుకోవాలి.

ముఖ్యంగా ఈనాటి విద్యార్థి, యువతరానికి సమయాన్ని వినియోగించుకోవడంలో ప్రతి ఒక్కరికి మానసిక సంసిద్ధత చాలా అవసరం. ఇది భవిష్యత్ లో పొందబోయే ప్రతి విజయానికి స్ఫూర్తిగా ప్రతి క్షణం వినియోగపడాలి. అందుకే పెద్దలంటారు కోరిక అమూల్యమైనది కానీ దానికి ఆలస్యం అనే గాలి సోకితే పొందాల్సిన ఫలితం చాలా ఖరీదుగా మారుతుందని ( Desire is Precious but delay is costly ) అందుకే మన చేతిలోనే మన గడియారం ఉంటే విజయం మనదే విజేతలం మనమే!

❖❖❖❖❖




❖❖❖❖❖




అక్షరనాదమును వినుట

అక్షరరుపమును కనుట, అభ్యాసముచే

అక్షరమునందు మనుటయు

అక్షరమిక తానెయౌటయౌ తెలుగమ్మా

అక్షరం ఉచ్చరిస్తున్నప్పుడు ఆ అక్షరనాదాన్ని వినడం, అక్షరాన్ని వ్రాసేటప్పుడ్డు ఆ అక్షరస్వరూపాన్ని ఆరాధనతో పరిశీలించడం, అక్షరనాదంలో, రూపంలో లీనమయ్యేలా సాధన చేయడం, అక్షరపరబ్రహ్మగా మారిపోవడమనే భావిస్తాను.

నన్నయ, తిక్కన,ఎర్రన

ఎన్నగ పోతన్నయు, బసవేశ్వరుడున్, వే

మన్నయు, ధూర్జటియును ఇపు

డున్నన్ పట్టించుకొందురో తెలుగమ్మా!

అమ్మా తెలుగమ్మా! నన్నయ, తిక్కన, ఎర్రన, పోతన,బసవేశ్వరుడు, వేమన, ధూర్జటివంటి వ్వాకవులు ఈ కాలంలో ఉంటే ఎవరైనా పట్టించుకుంటారా? పోషిస్తారా? అటువంటి మహాకవులను, ఆరాధించి, దివ్యకవిత్వం ఈ జాతికి అందించేవారిని గౌరవించి, ఆదరించే జ్ఞానం నాయకులకీ, సంపన్నులకీ కలిగించు.

❖❖❖❖❖





తెలుగు అసోసియేషన్ 'శ్రీ జొన్నవిత్తుల గారి సరదా సరదా సాయంకాలం'
కార్యక్రమానికి ఆహ్వానం

సిడ్నీ తెలుగు వారికి చిరపరిచితులు, తెలుగు వేదకవి, పేరడీ మాంత్రికుడు
**శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు** గారితో
**తెలుగు అసోసియేషన్ 'సరదా సరదా సాయంకాలం'**
అనే పద్య హాస్య కార్యక్రమాన్ని
**మంగళవారం 18-Sep-2018 తేదీన నిర్వహిస్తుంది.**

**స్థలం** : Marsden High School, West Ryde
**సమయం** : సాయంత్రం 06:30 నుండి
**టికెట్స్** : మనిషికి $10 ఇద్దరికి $15 Dinner is included
**RSVP** : by 08-Sep-2018 is essential for catering purposes

పని దినాలైన, మీరు తప్పక ఈ సాహితీ, హాస్య మిళిత కార్యక్రమానికి విచ్చేసి,
కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని కార్యవర్గం ఆశిస్తుంది.
వివరాలు మరియు RSVP కొరకు
**శ్రీ సారథి మోటమఱ్ఱి** గారిని **0 430 022 130** పై గాని
vani@sydneytelugu.org పై గాని సంప్రదించండి.







ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మ గురువిష్ణుః గురర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# శ్రీ గణేశ వైభవము




శ్రీవిళంబినామ సంవత్సరములో భాద్రపదమాసం శుక్లపక్ష చవితి తిధి రాత్రి 13-09-2018 గురువారము వినాయకచవితి పండుగ సందర్భంగా నాకు తెలిసినంత వరకు శ్రీగణేశవైభవమును గూర్చి వ్రాయుచున్నాను. కలియుగంలో వెంటనే అనుగ్రహించే దేవతలు దుర్గ మరియు గణపతులు మాత్రమేనని శాస్త్రము. **"కలౌ చండి వినాయక".**

ప్రథమపూజ గణపతికే చేయవలెను. ఎందుక? మనం సంకల్పించిన పనులు ఎలాంటి అడ్డంకులూ లేకుండా సవ్యంగా జరిగిపోవాలని అనుకొంటాం, కానీ ఏదో అడ్డంకులు తప్పవు. ఫలింతంగా మనం నిరాశ నిస్పృహలు చెందుతాం.

## ఎందుకిలా జరుగుతుంది?

సృష్టిలోనే ఉపకారం అపకారం చేసే కొన్ని శక్తులు ఎప్పుడూ తిరుగుతూ ఉంటాయి. వాటికి జీవుల చర్యల మీద అదుపు ఉంటుంది. వాటిని గణాలని పిలుస్తారు.

ఈ గణాలను అదుపు చెయ్యాలంటే ఒక మహాశక్తి కావాలి. ఆ మహాశక్తే అమ్మసృష్టి చేసిన గణపతి . పేరులోనే ఆయన ఏమిటో మనకి తెలుస్తుంది. ఆయన్నే వి(ఘ్న) నాయకుడు అని అంటారు.

విఘ్నాలకు అధిపతి వినాయకుడు. భక్తులకు విఘ్నాల నుండి ఆటంకాల నుండి రక్ష కల్పిస్తాడు. చివరికి దేవతలు, త్రిమూర్తులు కూడా విఘ్నాధిపతిని పూజిస్తేనే కాని వారి పనులు సఫలం అవుతాయంటే, ఇక ఇతరుల సంగతి చెప్పేదేముంది. మన ఆటంకాలను తొలగించుకోవటానికి ప్రప్రథమముగా గణపతిని పూజించాలి. ప్రతి ఇంట్లో గణపతికి సంబంధించిన షోడశనామపూజ (16నామాలు గణపతికి ఇష్టమయినవి) చేయవలెను. ఎందుకు ఈ 16 నామాలతో పూజచేయాలి? అంటే జీవి పుట్టిన దగ్గర నుండి చివరి వరకు 16 సంస్కారాలు చేస్తాడు. వాటినే షోడశకర్మలు అంటారు.

1) గర్భాదానము 2) పుంసవనము 3) సీమంతము 4) జాతకర్మము 5) నామకరణము
6) అన్నప్రాశనము 7) చౌలము (చెవులుకుట్టుట) 8) పుట్టువెంట్రుకలు 9) అక్షరాభ్యాసము
10) ఉపనయనము 11) ప్రాజాపత్యము 12) సౌమ్యము 13) శ్రీగోదానము 14) సమావర్తనము
15) వివాహము 16) అంత్యకర్మము

ఈ షోడశ కర్మలకు జీవితంలో ఎటువంటి ఆటంకములు లేకుండా గణపతిని నిత్యము ప్రతి ఇంట్లో షోడశనామపూజ చేయవలెను.

## గణేశషోడశనామ స్తోత్రము

**శ్లో ॥ సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః ।**
**లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ॥**
**ధూమకేతుర్గణాధ్యక్షో ఫాలచంద్రోగజాననః ।**
**వక్రతుండ శ్శూర్పకర్ణో - హేరంబ స్కందపూర్వజః ॥**

ఈ 16 నామాలతోగల అంతరార్థము వివరిస్తున్నాను.

1. **సుముఖః :-** మంచిముఖం ఉన్నవాడు, ముఖం పుట్టుకతో వస్తుంది. పార్వతీదేవి మొదట పసుపువినాయకుడ్ని నరుడిగా సృష్టించి ప్రాణప్రతిష్ట చేసింది, సాక్షాత్ శక్తిసంపన్నుడు. గజాసుర సంహారనిమిత్తం గణేశునికి ఏనుగుతల వచ్చింది. శ్రీ మహాలక్ష్మీ దేవి ఉండే 5వ స్థానం ప్రథమస్థానం ఏనుగు కుంభస్థలం. నిద్రలేవగానే గణపతిని దర్శించుటయే లక్ష్మీ కటాక్షము. ఏ ముఖాన్ని చూస్తే మీకు లక్ష్మీకటాక్షం వస్తుందో అంతకంటె సుముఖమేముంటుంది? లక్ష్మీ కటాక్షం అనగా ఉన్నది అనుభవించుట. మీరు అనుకున్నది జరుగుట.

2. **ఏకదంతశ్చ :-** ఒకే దంతము కలవాడు. కుడిచేతివైపు దంతం వుండదు. వ్యాసమహాభారతము వ్రాయు సమయమున తన కుడివైపు దంతమును విరిచి ఆ దంతముతో మహాభారత రచనను పూర్తి చేసాడు. లోకోపకారానికి తన దంతం విరిచివేశాడు అందువలన ఏకదంతుడైనాడు.

3. **కపిలో :-** ఎఱ్ఱటి వర్ణంగా ఉన్నవాడు. బాగా ఎరుపుకాదు, నలుపుతోకూడిన ఎరుపు. వినాయకుడు ఎప్పుడూ తెల్లగా ఉంటాడు. మరి ఈ ఎరుపు ఎక్కడిది? గజముఖాసుర సంహారం చేసేటప్పుడు రక్తంచింది వినాయకుని వళ్లంతా తడిసింది. అందువల్ల తెల్లగావున్న వినాయకుడుమీద నెత్తురు పడటంతో కపిలవర్ణంగా మారాడు అందువల్ల కపిలో అనే పేరు సార్థకమైంది.

4. **గజకర్ణికాయ :-** ఏనుగుచెవులు కలవాడు. లోకంలో ఏ దేవతామూర్తి స్వరూపంకి చెవులు కనబడవు కిరీటం పెట్టుకుంటారు కాబట్టి. ఒక్క వినాయకునికి మాత్రమే చెవులు బాహ్యంగా కనబడుట అనేమాటకు అర్థం. చెప్పింది ప్రశాంతముగా వింటాడు. గణపతికి చిన్న కళ్ళు, పెద్దచెవులు అంటే కొద్దిగా చూడటం, ఎక్కువగా వినటం.

5. **లంబోదరం :-** వ్రేలాడుతున్న కడుపు కలవాడు. మధుర పదార్థములు అంటే వినాయకునికి యిష్టం. వండిపెట్టినవి శుభ్రంగా తినేవాడు ఒక్క వినాయకుడు మాత్రమే. అందుకే వినాయకుడి చేతిలో లడ్డు ఉంటుంది. దీనిని బట్టి తింటునట్లు గుర్తు. మిగతా దేవతలకు నైవేద్యం పెట్టినపుడు (ప్రసాదం వైపు) వారు చూపు మాత్రమే ప్రసరింపచేస్తారు. లేక తాకుతారు, ఒక్క వినాయకుడు మాత్రమే స్వయంగా తింటాడు.

6. **వికటో :-** హాస్యముగా ప్రవర్తించుట. నవ్వు పుట్టించే పనులు చేసేవాడు. ఒకసారి వినాయకుని పుట్టిన రోజు వచ్చింది (శ్రీమహావిష్ణువు గణపతికి మేనమామ) గణపతిని ఆశీర్వదించటానికి వినాయకుని దగ్గరకు వెళ్ళాడు. చేతిలో వున్న చక్రం పక్కనపెట్టి లోపలికి వెళ్ళాడు. వినాయకుడు దానిని చూసి మ్రింగేసాడు. ఇది తెలుసుకున్న విష్ణుమూర్తి దానిని బయటకు రప్పించడానికి వినాయకుని ముందు గుంజిళ్ళు తీస్తాడు, అదిచూసి వినాయకుడు విరగబడి నవ్వుతాడు. ఆ నవ్వుకు సుదర్శన చక్రం బయటికి వస్తుంది. అప్పటి నుంచి వినాయకుడి ముందు గుంజిళ్ళు తీయుట ఆనవాయితీ అయింది. భక్తి శ్రద్ధలతో గణపతి కాళ్ళు పట్టుకొని ప్రార్థించి గుంజిళ్ళు తీస్తే వెనువెంటనే అనుగ్రహిస్తాడు. శాశ్వతంగా స్థిరత్వం ఇస్తాడు. వినాయకుడి ముందు హాస్యంగా ఏదైనా చేస్తే శీఘ్రంగా కరుణిస్తాడు.

7. **విఘ్నరాజాయ :-** ఒకే దేవాలయంలో ఇద్దరు గణపతులుంటారు. ఆలయ రాజద్వారం నుండి లోపలికి రాగానే ముందు విఘ్నరాజ దర్శనం ఇస్తాడు. ఈయన విఘ్నములను కల్పిస్తాడు, మన మంచి కొరకే, ఇంకా లోపలికి వెళ్తే వినాయకుడు కన్పిస్తాడు. ఈయన విఘ్నములను తీసేస్తాడు. ఈ ఇద్దరు సమానంగా పూజలందుకుంటారు.

8. **వినాయక :-** తనమీద నాయకుడు లేనివాడు. తానే నాయకుడు.

9. **ధూమకేతు :-** (అంటే తోకచుక్క పొగ పతాకముగా కలవాడు) ధూమ్రాసురుడ్ని చంపినవాడు. ధూమ్రాసురుడు అనే ఒక రాక్షసుడు విషవాయువులను అందరి మీదకు పంపి చంపేస్తుంటాడు. తన మరణం ప్రక్కరాజ్యంలోని రాజుగారి భార్య గర్భంలో ఉన్నాడని తెలుసుకుని ఆమెను చంపే ప్రయత్నం చేసాడు. వారు వినాయకుడిని ప్రార్థించగా పిల్లవాడి రూపములోవచ్చి ఆమె తొడమీద కూర్చున్నాడు. ధూమ్రాసురుడు విషవువాయువును గణపతి మీద ప్రయోగిస్తాడు. ఆ విషవాయువును వినాయకుడు లోపలికి పుచ్చుకుంటాడు. ఆ పుచ్చుకున్న విషవాయువును తిరిగి ధూమ్రాసురుడిపై ప్రయోగిస్తాడు. అతను మరణిస్తాడు. పొగని పతాకముగా చేసుకున్నవాడు కనుక ఆయనకు ధూమకేతు నామం సార్థకమైంది.

10. **గణాధ్యక్ష :-** గణములకు అధిపతి, గణ అనగా ఒక సంఘం. అన్ని గణములకు పతియైనవాడు. లోకములో ఉన్న సమస్త భూతముల చేత పొందబడవలసినవాడు. కాబట్టి గణాధ్యక్షుడైనాడు.

11. **ఫాలచంద్ర :-** శివుడి శిరస్సుమీద చంద్రరేఖ వున్నట్లు. ఈయన కూడా చంద్రరేఖ ధరించినవాడు కనుక పాలచంద్ర నామం సార్థకమైంది.

12. **గజానన :-** ఏనుగు యొక్క ముఖం కలవాడు. తన తొండముతో పెద్ద పెద్ద దుంగలను ఎత్తి విసిరిపారేయగలడు. క్రేన్ చేయలేని పనులు కూడా ఏనుగు తన తొండంతో చేస్తుంది తేలికైన పనులు కూడా చేస్తుంది. దీని అర్థం తీసుకునేటప్పుడు ఆలోచించి తీసుకొనుట, ఇచ్చేటప్పుడు ఆలోచించకుండా యిచ్చుట, ముఖ్యంగా క్రేన్ పెద్ద యినుప స్థంభం ఎత్తుతుంది కాని పిన్నీసుని ఎత్తలేదు. ఏనుగు పెద్దవస్తువు నుండి పిన్నీసు వరకు తీస్తుంది. అంటే పెద్ద పనిని/చిన్న పనిని కూడా అవలీలగా చేయగలవాడు అని అర్థం.

13. **వక్రతుండం :-** వక్రము అంటే విఘ్నం. విఘ్నములను నశింపచేస్తాడు. మనలో వుండే వక్రమాటలు పోగొట్టువాడు. ఆయన తొండం కుడివైపు వంకర తిరిగి ఉంటుంది. చూచుటకు ప్రణవాకారముగా వుండును అందువల్ల వక్రతుండనామం సార్థకమైంది.

14. **శూర్పకర్ణో :-** చేటలాంటి చెవులు. ఏది చెప్పినా వింటాడు. వినిన తర్వాత ఇవ్వవచ్చా లేదా అని చేటగా చెరిగివేస్తాడు. దీని అర్థం. చేట చెరిగినప్పుడు మంచిని తీసుకుంటుంది. చెడు పదార్థములను బయటకు విసర్జించుట చేస్తుంది. అలాగే గణపతి కూడా.

15. **హేరంబ :-** సింహాంచేత పూజింపబడిన ఏనుగు. ఏనుగుకి సింహం కలలోకివస్తే మరణం. అటువంటి సింహాంచే పూజింపబడినవాడు. దీని అర్థం ఈశ్వరుడు కూడా గణపతిని పూజించినట్లు శివపార్వతుల కళ్యాణంలో తెలుస్తుంది. ఈశ్వరుడు సాక్షాత్ సింహస్వరూపమే.

16. **స్కందపూర్వజ :-** సుబ్రహ్మణ్యేశ్వరునికి పెండ్లిచేసినవాడు వినాయకుడు. రాజ్యం ఇప్పించింది వినాయకుడే. భూప్రదక్షిణ సమయంలో వైరాగ్యం కూడా వినాయకుడి ద్వారానే వచ్చింది. అందువల్ల స్కందపూర్వజుడైనాడు, పెద్దగా తన కర్తవ్యం నిర్వర్తించాడు.

నాకున్న అనుభవములో నేను చదివినది, తెలుసుకున్నది కొద్దిగా మాత్రమే. గణపతి 16 నామాలతో గల విషయాలను అందరికి తెలియాలి అనే ఉద్దేశ్యముతో వ్రాసితిని కావున ఆస్తికులు గణపతి 16 నామాల శ్లోకం ప్రతివారు ప్రతిరోజు పఠించి, తమకు వస్తున్న ఆటంకములను పోగొట్టుకొని గణపతి కృపకు పాత్రులయ్యెదరని ఆ పార్వతీ పరమేశ్వరులను ప్రార్థించుచున్నాను. ఇందులోని ఏదైన తప్పులున్న క్షమించి మీ సహకారాన్ని అందించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు**

ఈ పై విషయములు వ్రాయుటకు నాకు అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ (సిడ్నీ) (ఆస్ట్రేలియా) వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



రచయిత :
పి.వి.యల్.కె.ప్రసాద్,
జ్యోతిష్యరత్న,
అయోధ్యానగర్ - 20-3/1-34,
గాంధీనగర్ (పి.ఓ.)
విజయవాడ - 520 003.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము,
ఇండియా.

Email : prasadastrologer.pp43@gmail.com
Cell: No. +61 9000909146

విజయవాడ,
14-08-2018



# అతి సర్వత్ర వర్జయేత్!

- శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

అతిగా ప్రేమ చూపకు

అది దగ్గరతనాన్ని దూరం చేస్తుంది.

అతిగా వినయం చూపకు

అది నక్కను గుర్తుకు తెస్తుంది

అతిగా కోపం తెచ్చుకోకు

అది విచక్షణను పోగొడుతుంది

అతిగా భుజించకు

అది ఆరోగ్యానికి చేటు తెస్తుంది

అతిగా నిద్రపోవకు

అది ఏబ్రాసితనాన్ని కలిగిస్తుంది

అతిగా మేలుకోకు

అది మందమతిని చేస్తుంది

అతిగా మాట్లాడకు

అది వదరుబోతుని చేస్తుంది

అర్థం చేసుకో

అతి సర్వత్ర వర్జయేత్.

❖❖❖❖❖








❖❖❖❖❖

# ఒకే ఒక్కడు

- శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

సునంద ఇల్లంతా చక్కగా సర్దింది. బజ్జీలు చేసింది. స్వీట్లు బయటినించి తీసుకువచ్చాడు సునంద భర్త ప్రకాష్ రావు. అతడు ఆరోజు ఆఫీసు నించి త్వరగా వచ్చేసాడు. శిరీష డిగ్రీ చదివింది. ఖాళీగా కూర్చోవడం ఇష్టం లేక కాన్వెంటులో టీచరుగా చేస్తోంది. శిరీషకి అన్నయ్య వున్నాడు. అతడి పేరు సతీష్. అతడు బెంగళూరులో ఎమ్.టెక్. చదువుతున్నాడు.

అనుకోకుండా శిరీషకి మంచి సంబంధం వచ్చింది. ఆరోజు పెళ్ళిచూపులు. సాయంత్రం ఆరుగంటలకి పెళ్ళికొడుకు, అతడి స్నేహితుడు అమ్మాయిని చూడడానికి వస్తామన్నారు. ముందర అబ్బాయికి నచ్చితే తరవాత అబ్బాయి తల్లి, తండ్రి వస్తామన్నారు. సునంద స్నేహితురాలు కమల వచ్చి శిరీషకి చీర కట్టి, పొడవుగా జడవేసి, పువ్వులు పెట్టి అలంకరించింది. 'కుందనబ్బొమ్మలా వున్నావే అమ్మలూ! నీకు నా దిష్టే తగిలేలా వుంది. నాకే కొడుకుంటేనా, నిన్నే నా కోడలుగా చేసుకునుండేదాన్ని.' అంది శిరీష బుగ్గ ముద్దు పెట్టుకుంటూ.

శిరీష అందంగా సిగ్గు పడింది.

కమల అంది, 'ఇదుగో శిరీషా! నీ పొడవాటి జడ, నీ అందం ఎవరికీ రావు. ఇప్పటివాళ్ళలాగా నిక్షేపంలాంటి జుట్టు కత్తిరించుకుని,పిచ్చిడ్రస్సులు వేసుకుని, జుట్టు విరబోసుకుని, నీ అందాన్ని పాడు చేసుకోకు.'

'ఇదుగో కమలా! దానికి నీతిబోధలు తరవాత చేద్దూగాని. సోఫాలో ఈ కవర్లు వెయ్యి.' అంటూ బీరువాలోంచి కవర్లు తీసిచ్చింది. అన్నట్లు అల్మారాలో వున్న గాజుప్లేట్లు శుభ్రంగా తుడిచివుంచు. మొన్న కడిగినవే అనుకో, అయినా ఓసారి తుడుస్తే నయం కదా?'

'అబ్బా, నువ్వు హడావిడి పడిపోయి అందర్నీ కంగారు పెట్టకు సునందా! వచ్చేది ఇద్దరే కదా? పెళ్ళికొడుకు, అతడి స్నేహితుడు. ఎంతోసేపు వుండరు కూడాను. పెళ్ళికొడుకు మళ్ళీ పదకొండుగంటల ఫ్లైట్ కి ఢిల్లీ ఆఫీసుపని మీద వెళ్ళాలిట కదా? వాళ్ళు సరిగ్గా ఆరుగంటలకివచ్చేస్తారు. ఈలోగా నువ్వు ప్లేట్లలో ఫలహారాలు సిద్ధం చేసి వుంచు.

'ఏ నిముషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరూ?
విధి విధానమును తప్పించుటకై ఎవరు సాహసించెదరూ?'

సెల్ ఫోన్ మోగగానే ప్రకాష్ రావు ఫోను ఎత్తాడు. అందులో పైపాట రింగ్ టోన్ గా వస్తోంది. అది పెళ్ళికొడుకు తండ్రి చేసిన ఫోను. వాళ్ళు బయలుదేరారట. ఎక్కువసేపు వుండరట. ఏమీ హడావిడి పడద్దని, టిఫినులేం పెట్టద్దని, పిల్లని చూపిస్తే చాలని చెప్పారు. అందరూ వాళ్ళకోసం ఎదురు చూస్తున్నారు. సునంద ముందరే కాఫీ కలిపివుంచింది.

గడియారం ఏడుగంటలు కొట్టింది. సరిగ్గా అప్పుడే గుమ్మంలో స్కూటరు ఆగిన చప్పుడైతే .....................

'ఏమేవ్! పెళ్ళివారొచ్చేసారు.' అంటూ గావుకేక పెట్టాడు ప్రకాష్ రావు. అసలే పెళ్ళికొడుకు ఎక్కువ సేపు

వుండనన్నాడని సునంద ట్రేలో కాఫీలు, కమల మంచినీళ్ళు కంగారుగా తేవడంలో కాఫీ సునంద చీరమీద పడింది.

ఇంతలో స్కూటరు మీంచి ఒక పెద్దాయన దిగి, 'ఏమండీ, ఇది జి. ప్రసాదరావు గారిల్లేనా?' అని అడిగాడు.

ప్రకాష్ రావు చిరాగ్గా మొహం పెట్టి, 'కాదు. ఇది ప్రకాష్ రావు ఇల్లు. జి.ప్రసాదరావు గారిల్లు ఇటు రెండిళ్ళవతల చిన్న ఆకుపచ్చ గేటుంటుంది. ఆ ఇంటికి వెళ్ళండి.' అన్నాడు.

సునంద, కమల తిట్టుకుంటూ కాఫీ, మంచినీళ్ళు లోపలికి తీసుకు వెళిపోయారు. సునంద అనవసరంగా కొత్తచీరపాడయిపోయిందనుకుంటూ కాఫీ పడ్డచోట చీర తడిపేసి ఇంకో చీర మార్చింది.

'పోన్లే సునందా! ఒక్కోసారి ఇలా జరుగుతుంటాయి. చీర పాడయిందని దిగులు పడకు.' అంది కమల తను తెచ్చిన మంచినీళ్ళు తనే తాగుతూ.

ఎప్పుడొస్తాడా అని ఎదురు చూస్తున్న శిరీష కూడా నిరాశ పడింది, అన్న టైము దాటిపోతోందే అనుకుని.

నేల మీద పడ్డ కాఫీని తుడవమని పురమాయించింది పనమ్మాయి రత్తమ్మని. రత్తమ్మ అక్కడ తుడిచేసి, 'ఇంక నేను వెడతానమ్మా. ఇప్పటికే శానా టైమయి పోయింది. ఇంతసేపేం చేస్తున్నావంటూ మా ఆయన గొడవ పెడతాడు.' అని వెళిపోయింది.

ఈలోగా ఎనిమిది గంటలు కూడా దాటి తొమ్మిది అయింది. ఎవరూ భోజనాలు కూడా చెయ్యకుండా కూచున్నారు. తీరా భోజనాలకి కూచుంటే, మధ్యలో వస్తారేమోనని ఎవరూ భోంచెయ్యలేదు. పదిగంటలు దాటింది. వాళ్ళు రాలేదు. ఎందుకు రాలేదో అని కంగారు పడుతున్నారు.

ప్రకాష్ రావు పెళ్ళికొడుకు తండ్రికి ఫోను చేసాడు. ఆయన, 'నేనూ కంగారు పడుతున్నానండి. ఫోను చేస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుపోయామని,కంగారు పడవద్దని, కొంచెం సేపట్లో మీ ఇంటికి వెళ్తున్నామని చెప్పాడండి.' అన్నాడు.

చాలాసేపు ఎదురుచూసి శిరీష చీర మార్చేసి, పంజాబి డ్రస్సు వేసుకుంది. తల్లి గొడవ పెడుతుంటే భోజనానికి కూర్చోబోయింది. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. శిరీష హడావిడిగా లేచి గదిలోకి వెళ్ళింది, మళ్ళీ చీర కట్టుకోవడానికి.

ప్రకాష్ రావు వెళ్ళి తలుపు తీసాడు. ఎదురుగుండా ఇద్దరు యువకులు నిల్చుని ఉన్నారు. అందులో ఒకతడి చొక్కానిండా రక్తపు మరకలు ఉన్నాయి. ప్రకాష్ రావు కంగారుగా అడిగాడు, 'మీరు............మీరు............'

అప్పుడు ఆ రెండో అతడు అన్నాడు, 'కంగారు పడకండి. మేము పెళ్ళిచూపులకనే వచ్చాము. ఇదుగో, ఇతడే పెళ్ళికొడుకు. పేరు సుధాకర్. నా పేరు మధు. మేమిద్దరం స్కూటరు మీద వస్తూంటే..........'

ప్రకాష్ రావు ఒకపక్కకి తప్పుకుని వాళ్ళకి దారి ఇస్తూ అన్నాడు, 'రండి, రండి, లోపలికి వచ్చి కూర్చోండి. ముందు కాసిని మంచినీళ్ళు తాగి స్తిమితపడండి. తరవాత చెబుదురు గాని. సునందా! మంచినీళ్ళు తీసుకురా. పెళ్ళివారొచ్చారు.'

సునంద హడావిడిగా మంచినీళ్ళు తీసుకువచ్చి, వాళ్ళ అవతారాలు చూసి కంగారు పడింది. వాళ్ళిద్దరూ మంచినీళ్ళు

తాగారు.

ప్రకాష్ రావు అడిగాడు, 'ఏం నాయనా? దారిలో ఏక్సిడెంట్ ఏమన్నా అయిందా? చొక్కా నిండా రక్తం వుంది, గట్టిగా దెబ్బలేమైనా తగిలాయా?'

మధు అన్నాడు, 'మరేనండి. ఏక్సిడెంట్ అయింది. కాని మాక్కాదు. మేమిద్దరం స్కూటరు మీద వస్తూంటే దారిలో ట్రాఫిక్ జామ్ అయింది. ఒకచోట జనం గుమిగూడి పోయివున్నారు. మేము స్కూటరు ఒక పక్క పార్క్ చేసి ఏం జరిగిందా అని ఆ గుంపులోకి వెళ్ళి చూసాము. ఒక అతనెవరో స్కూటరు మీద వేగంగా వెడుతున్నాడు. అదేసమయంలో ఒక కుర్రాడు రోడ్డు దాటుతూంటే, అతడు మోటారుసైకిలుతో ఆ కుర్రవాడిని గుద్దేసి ఆగకుండా వెళిపోయాడట. ఆ కుర్రాడు రోడ్డు మీద రక్తపు మడుగులో పడి గిలగిల కొట్టుకుంటున్నాడు. ఎవరూ ఆ కుర్రాడిని ఆస్పత్రికి తీసికెళ్ళే ప్రయత్నాలు చెయ్యటల్లేదు. మీడియా వారు కెమేరాలతో ఫోటోలు, వీడియోలు తీస్తున్నారు. జనం కూడా వాళ్ళ మొబైల్ ఫోన్లతో వీడియో తీసుకుంటున్నారు. సుధాకర్ ఆ కుర్రాడి దగ్గరకి వెళ్ళబోతుంటే, నేను ఆపాను. 'ఒరేయ్, మనకెందుకొచ్చిన గొడవరా? నువ్వు పెళ్ళిచూపులకెళ్ళి, అక్కడినించి ఎయిర్ పోర్ట్ కి వెళ్ళాలి. పైగా ఇది ఏక్సిడెంటాయే. పోలీసు కేసవుతుంది, అనవసరంగా లేనిపోని చిక్కుల్లో ఇరుక్కోవద్దురా. పద, వెళిపోదాం.' అన్నాను. అయినా 'పెళ్ళిచూపులు, నా ఉద్యోగం ముఖ్యమే కానీ, అంతకన్నా ముఖ్యం, అతనెవరైనా కానీ, ఒక మనిషి చావు బతుకుల్లో వుంటే, సాటి మనిషిగా అతన్ని కాపాడాల్సిన కనీస మానవత్వ ధర్మాన్ని నేను విడలేను.' అంటూ నామాట వినిపించుకోకుండా పరిగెట్టుకుంటూ వెళ్ళి అతడిని చేతుల్లోకెత్తుకున్నాడు. అప్పుడు అందరూ వీడికి దారి ఇచ్చారు. అక్కడున్న అంతమంది తమకేమీ పట్టనట్టు వేడుక చూస్తుంటే ఈ ఒకేఒక్కడు అటు పోతున్న ఆటోని ఆపి అందులో ఆ కుర్రాడిని ఎక్కించి తను కూర్చున్నాడు. నేను కూడా సాయంగా వాడి పక్కన కూర్చున్నాను. దగ్గరలో ఉన్న ఆస్పత్రికి తీసికెడితే వాళ్ళు డబ్బు కడితే గాని చేర్చుకోమన్నారు. అప్పుడు వీడు తన క్రెడిట్ కార్డ్ ఉపయోగించి డబ్బు కట్టి ఆస్పత్రిలో చేర్చాడు. తరవాత ఆ కుర్రాడి జేబులో ఫోను తీసుకుని, అతడి ఇంటికి ఫోను చేసాడు. కాసేపున్నాక అతడి తలిదండ్రులు లబోదిబోమంటూ ఆస్పత్రికి చేరుకున్నారు. ఏం అవసరం వుంటుందోనని మేముకూడా అక్కడే ఉండిపోయాము. ఒక గంట తర్వాత డాక్టర్లు బయటికి వచ్చి, ' సమయానికి తీసుకు వచ్చారండి. కొంచెం ఆలస్యమైతే అతడిని బ్రతికించడం కష్టమయ్యేది. ఇప్పుడింక ఏమీ పరవాలేదు. ప్రమాదం తప్పింది.' అని చెప్పారు. అప్పుడు మళ్ళీ మేము ఏక్సిడెంట్ అయిన చోటికి వెళ్ళి, అక్కడ పార్క్ చేసిన మా స్కూటరు తీసుకుని ఇలా వచ్చాము..'

ప్రకాష్ రావు అన్నాడు,'అయ్యో, అలాగా నాయనా? ముందు స్నానం చేసి బట్టలు మార్చుకోండి. భోంచేసాక అప్పుడు అమ్మాయిని చూద్దురు గాని.'

సుధాకర్ అన్నాడు, 'అబ్బేబ్బే, పరవాలేదండీ. మీకు అభ్యంతరం లేకపోతే ముందు అమ్మాయిని చూపించండి. నేను వెంటనే రూమ్ కి వెళ్ళి, బట్టలు మార్చుకుని ఎయిర్ పోర్ట్ కి వెళ్ళాలి. ఈ ఫ్లైట్ దొరకదేమో. నెక్స్ట్ ఫ్లైట్ అయినా కేచ్ చేసి ఢిల్లీ వెళ్ళాలండి.'

ఇంతలో కమల వారిద్దరికీ కాఫీలు తెచ్చి ఇచ్చింది. వాళ్ళు తాగుతున్నారు.

లోపల సునంద తన కూతురితో అంది, 'అమ్మా! అబ్బాయి నల్లగా వున్నాడమ్మా. మనకి సంబంధం వద్దు. నువ్వు కుందనం బొమ్మలా వుంటావు. ఆ కుర్రాడు నీకు జోడీ కాడు.'

శిరీష నిశ్చలంగా అంది, 'అమ్మా! అతను నల్లగా వున్నా మనసు తెల్లగా స్వచ్ఛమైనది. అంతమందిలో అతనొక్కడే మానవత్వపు విలువలు, ఆపదలో ఆదుకునే సేవాగుణం కలిగిన మంచి మనిషి. ఓమూల ఓ మనిషి ఏక్సిడెంట్లై చావుబతుకుల్లో వుంటే అందరూ చుట్టూ గుమిగూడి, వేడుక చూస్తూ, వినోదంగా సెల్ ఫోన్లలో వీడియోలు తీసారే గాని, ఒక్కళ్ళూ అతన్ని ఆస్పత్రిలో చేర్పించడం గాని, 108కి ఫోను చెయ్యడం గాని చెయ్యలేదు. టెక్నాలజీ అభివృద్ధి చెందింది గాని, దానివల్ల మానవ సంబంధాలు, మనిషికుండాల్సిన మానవత్వ లక్షణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. అదేవిధంగా మీడియా కూడా వీడియోలు తీసి తమ ఛానెళ్ళలో ప్రసారం చేస్తారే గాని, ఏ ఒక్కళ్ళూ అత్యవసర సహాయక చర్యలు చెయ్యరు. అటువంటి క్లిష్ట సమయంలో ఒక్కడంటే ఒక్కడు, ఒకేఒక్కడు వచ్చి తన స్నేహితుడు పోలీసు కేసవుతుంది, అవతల పెళ్ళిచూపులు, తరవాత, ఫ్లైట్ కి ఢిల్లీ వెళ్ళాలి, వెళిపోదాం అని చెప్పినా కూడా, 'అంతకంటే ముఖ్యం మనిషి ప్రాణం పోతుంటే సాటి మనిషిగా వెంటనే ఆస్పత్రికి తీసికెళ్ళి వైద్యం చేయించి అతడ్ని రక్షించడమే నా తక్షణ కర్తవ్యం.' అన్న, గొప్ప మానవత్వ విలువలు, సేవాగుణం కలిగిన ఈ మంచి మనిషినే నేను పెళ్ళి చేసుకుంటానమ్మా. ఆయనని నేను చూడక్కర్లేదు. ఆయనకి నేను నచ్చితే చాలు. ఈ సంబంధం సెటిల్ చేసెయ్యండి.'

సునంద శిరీషను హాల్లోకి తీసుకువచ్చి కూర్చోబెట్టింది. సుధాకర్ ఆమెకేసి రెప్పవాల్చకుండా చూసాడు. వెంటనే అన్నాడు, 'మీ అమ్మాయి నాకు నచ్చిందండి. నాకు నచ్చితే మా ఇంట్లో వాళ్ళంతా వెంటనే ఓ.కె. చేసేస్తారు. ఐతే పచ్చగా వున్న మీ అమ్మాయికి నల్లగా వున్న నేను నచ్చుతాననుకోను. అందుకని ముందు మీ అమ్మాయి అభిప్రాయం కనుక్కోండి.'

సునంద అంది, 'అమ్మాయిని అడగాల్సిన పనిలేదు నాయనా. మధు చెప్పిందంతా అమ్మాయి వింది. ఇందాకే, అసలు మిమ్మల్ని చూడాల్సిన పని లేదని, మనస్ఫూర్తిగా మీరంటే ఇష్టపడుతున్నానని, ఈ సంబంధం ఖాయం చెయ్యమని నాతో అంది నాయనా.'

శిరీష సిగ్గుతో తల ఎత్తి అతనికేసి చూసి చిరునవ్వు నవ్వింది. ఇద్దరి చూపులూ కలిసాయి. ఇద్దరూ చూపులతో సంభాషించుకున్నారు.

❖❖❖❖❖



# ముత్తుస్వామి దీక్షితర్ వార్షికోత్సవ వేడుకలు

- శ్రీ గిరిధర్ తిరుమల్లై, సిడ్నీ

04 August 2018 తేదీన ముతుస్వామి దీక్షితర్ జ్ఞాపకార్థమై "కర్పహావల్లి" (సంస్థ) సంగీత విభవారిని నిర్వహించింది. "కర్పహావల్లి", నమోదైన non-profit సంస్థ. 2007 లో సిడ్నీలో యువ సంగీత కళాకారులచే స్థాపించబడింది. శ్రీలంక మరియు భారతీయ వర్గాలకు మరియు కర్ణాటక సంగీత కళా రూపాల యొక్క ధనిక సంప్రదాయాలు మరియు అభ్యాసాన్ని కాపాడటం మరియు పెంపొందించడం కర్పహావల్లి యొక్క ధ్యేయం.


సిడ్నీ సంగీత విద్యార్థుల నుండి అద్భుతమైన ప్రదర్శనలతో రోజు 04-Aug-2018 ప్రారంభించబడింది. శ్రీ G. రవికిరణ్, శ్రీ T M కృష్ణ శిష్యుడు Sydney పిల్లలకు శిక్షణ (Finishing touches) ఇచ్చారు. పిల్లలు అనేక Nottuస్వరాలు మరియు ఇతర దీక్షితర్ కృతులు/కీర్తనలు - పక్కవాద్యాలతో ధైర్యంగా వేదిక పై పాడారు. 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలు వారి స్వర నైపుణ్యాలను ప్రదర్శించారు.

ఇండియా నుండి ఈ కార్యక్రమానికి యేతెంచిన కళాకారులు శ్రీ జి. రవికిరణ్ , శ్రీమతి చారులతా రామనజుం , ఇంకా స్థానికంగా శ్రీమతి లక్ష్మి కుమారా గురుపరన్, శ్రీమతి సంగీతా అయ్యర్, శ్రీ గిరిధర్ తిరుమల్లై అందరూ కలిసి, 14 రాగాల majestic composition of ముతుస్వామి దీక్షితర్ "శ్రీ విశ్వనాథం భజేహం", పాడారు. This is the 2nd Longest composition in any country's any type of musc. 35 మందికి పైగా స్థానిక కళాకారులు పాల్గొన్నారు. . చాలామంది మొదటిసారి ప్రదర్శకులు కూడా పాల్గొన్నారు. అనేకమంది సంగీత కళాకారులు తమ వాద్యాలతో వారి కర్నాటిక్ సంగీతం నైపుణ్యాలు ప్రదర్శించారు. శంకరాభరణం రాగం Nottuswarams మాత్రమే కాకుండా, మరి సుమద్యుతి, వేగవాహిని, రుద్రప్రియ, మాధవ మనోహరి, నామధేశి లాంటి ఎన్నెన్నో rare రాగాలు, 'నర్మదా కావెరీ, 'మహా లక్ష్మి కరుణా రస ళహరి', 'వీణ పుస్తక ' లాంటి అరుదైన కీర్తనలు/కృతులు కళాకారులు పాడారు.

(http://karpahavalli.org.au/registered-participants/?mc_cid=eaf11cda35&mc_eid=13e595129b).

❖❖❖❖❖





# తెలుగు అసోసియేషన్, సిడ్నీ
# సెప్టెంబరు 2018

Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Standard Time (AEST)

## SEPTEMBER 2018

**Sri Vilambi Sravana Ba Shasti to Bhadrapada Ba Panchami**

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam P – Purva U – Uttara R – Raahu Kaalam Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **30**<br>Ba Panchami 11:24<br>Kruthika 6:39<br>Va 22:20 to 23:54 | **2**<br>Ba Shasti 2:14<br>Bharani 1:33<br>Va 13:25 to 15: 0 | **9**<br>Ba Chaturdasi 7: 5<br>Makha 12:33<br>Va 1:45 to 3:12<br>Va 19:46 to 21:12 | **16**<br>Su Sapthami 20:22<br>Anuradha 7:21<br>Va 13:26 to 15:11 | **23**<br>Su Triodasi 10:11<br>Dhanista 0: 1<br>Va 7:54 to 9:39 |
| **MON**<br>R - 7:30 to 9:30 | | **3**<br>Ba Sapthami 1:10<br>Ba Astami 23:46<br>Kruthika 1:17<br>Va 16:51 to 18:24 | ●**10** Bhadrapaham<br>Ba Amavasya 3:58<br>Pubba 10:11<br>Va 16:46 to 18:13 | **17**<br>Su Astami 22:15<br>Jyesta 9:26<br>Varjyam Nil | **24**<br>Su Chaturdasi 11:41<br>Satabhisham 2:18<br>Va 9:13 to 10:57 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | Sydney<br>Sun Rise Set<br>1 6:14 17:36<br>8 6:05 17:40<br>15 5:55 17:45<br>22 5:46 17:50<br>29 5:36 17:55 | **4**<br>Ba Navami 21:49<br>Rohini 0:38<br>Mrugasira 23:23<br>Va 5:57 to 7:28 | **11**<br>Su Padyami 1: 4<br>Su Vidiya 22:27<br>Uttara 8: 7<br>Va 15:59 to 17:29 | **18**<br>Su Navami Full<br>Moola 12:11<br>Va 10:24 to 12:11<br>Va 22:58 to 0:46 | ●**25**<br>Su Poornima 12:51<br>P.Bhadra 4:14<br>Va 14:21 to 16: 3 |
| **WED**<br>R - 12:00 to 13:30 | Melbourne<br>Sun Rise Set<br>1 6:57 17:57<br>8 6:32 18:03<br>15 6:21 18:09<br>22 6:10 18:15<br>29 6:00 18:21 | **5**<br>Ba Dasami 19:26<br>Arudra 21:43<br>Va 7:12 to 8:42 | **12**<br>Su Thadiya 20:34<br>Hasta 6:36<br>Va 14:16 to 15:48 | **19**<br>Su Navami 0:33<br>P.Ashadha 15: 8<br>Varjyam Nil | **26**<br>Ba Padyami 13:24<br>U.Bhadra 5:33<br>Va 17:57 to 19:37 |
| **THU**<br>R - 13:30 to 15:00 | Festivals & Holidays<br>3 – Krishnastami<br>13 – Vinayaka Chavithi<br>26 – Mahalaya Paksham | **6**<br>Ba Ekadasi 16:42<br>Punarvasu 19:46<br>Va 8:45 to 10:13 | **13**<br>Su Chavithi 19:13<br>Chitra 5:37<br>Va 11: 9 to 12:44 | **20**<br>Su Dasami 3: 6<br>U.Ashadha 18:13<br>Va 0:10 to 1:58<br>Va 22:44 to 0:33 | **27**<br>Ba Vidiya 13:32<br>Revathi 6:22<br>Varjyam Nil |
| **FRI**<br>R - 10:30 to 12:00 | School Holidays<br>NSW - 23 Sep to 30 Sep<br>VIC - 23 Sep to 30 Sep | **7**<br>Ba Dwadasi 13:42<br>Pushyami 17:27<br>Va 3: 0 to 4:26 | **14**<br>Su Panchami 18:50<br>Swathi 5:20<br>Va 11: 6 to 12:44 | **21**<br>Su Ekadasi 5:39<br>Sravanam 21:19<br>Varjyam Nil | **28**<br>Ba Thadiya 13: 8<br>Aswini 6:54<br>Va 2:49 to 4:27<br>Va 16:31 to 18: 7 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **1**<br>Ba Panchami 2:35<br>Aswini 1:19<br>Va 11: 1 to 12:38 | **8**<br>Ba Triodasi 10:25<br>Aslesha 14:58<br>Va 4:55 to 6:21 | **15**<br>Su Shasti 19: 7<br>Visakha 6: 0<br>Va 10:14 to 11:55 | **22**<br>Su Dwadasi 8: 8<br>Dhanista Full<br>Va 1:46 to 3:33 | **29**<br>Ba Chavithi 12:25<br>Bharani 6:56<br>Va 18:48 to 20:23 |

suklam baradharam vishnum sasi varnam chaturbhujam |
prasanna vadanam dhyayeth sarva vighnopa santhaye ||




# AVI

AUSTRALASIAN VAULTING INDUSTRIES

## SAFE DEPOSIT BOXES





## Largest & Most Secure Vault In Western Sydney

Affordable (from$22pm) - Complimentary Insurance ($10k free)
Eyelock Biometrics - Unlimited Access - 10 years Experience

VISIT US FOR A TOUR OF THE VAULT

H145, 28 Lexington Dr
BELLA VISTA

02 8326 7907

www.avivaults.com.au


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

ONSITE PATHOLOGY

## PREVIEW CENTRAL EQUITY'S

# NEW MELBOURNE APARTMENT TOWER

**INSPECT BEFORE THE OFFICIAL PROJECT LAUNCH**

**FOCUS** APARTMENTS



*Artist's impression*

**A vibrant new inner-city community, in the heart of Southbank's celebrated Arts precinct**

**Prime Southbank Location**

Walk to Melbourne CBD, Crown Entertainment Complex, Royal Botanic Gardens, Arts Precinct, trains & trams, cafes, restaurants & more.

Exclusive resident facilities: Residents' lounge, dining, landscaped BBQ terrace, indoor pool, gym, sauna, cinema, concierge & more.

1 bed from **$489,000*** | 2 beds from **$669,000*** | 3 beds from **$899,000***

Inspect in Sydney office by appointment:

**299 Elizabeth Street, Sydney**

**focusapartments.com**

1800 445 520

Multilingual staff available, many Indian languages spoken

**CENTRAL EQUITY**

AWARD WINNING MELBOURNE DEVELOPER

30TH YEAR CELEBRATION

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

**Prices as at 29/8/2018 until sold.*